PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 24.05.2013, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 51 పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ? సంరక్షణ కొరకు...

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)

Dr. T. Ravikumar's

రిచ్ హాస్పిటల్

రవి చిన్నపిల్లల హాస్పిటల్



# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

# జైలులో జగన్ @ 365

తాత రాజారెడ్డిలోని పౌరుషం, తండ్రి రాజశేఖరరెడ్డిలోని పట్టుదల పుణికి పుచ్చుకుని యదుగూరు సందింటి వారసుడిగా సీమగడ్డపై జన్మించిన యువకిశోరం "జగన్". ఇప్పుడు రాష్ట్రమంతా వినిపిస్తున్న పేరు "జగన్". ఢిల్లీ నుండి గల్లీ దాకా అన్ని రాజకీయపార్టీల నేతల గుండెల్లో దడపుట్టిస్తున్న పేరు "జగన్". అతి సామాన్యుడి నుండి అనితర సాధ్యులవరకూ చర్చించుకుంటున్న పేరు "జగన్".



ఇంతటి సంచలనాన్ని సృష్టిస్తున్న ఆ "జగన్" చెంచల్‌గూడ జైలుకి వెళ్ళి మే27వ తేదీకి యేడాది పూర్తవుతుంది. జగన్‌ని (మిగతా 10వ పేజీలో)

## నిప్పుల కొలిమిలో కాంగ్రెస్

• రాలుతున్న మంత్రులు • రగులుతున్న విభేదాలు



రాష్ట్రంలో ఎండల ధాటికి ప్రజలు విలవిల లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు పార్టీలో ముదిరిన సమస్యల వల్ల అల్లాడుతున్నారు. 12లో

## గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ విద్యతో జివికె చిన్మయ విద్యాలయ

(వివరాలు 6, 7 పేజీలలో)



ఈ నెల 18వ తేదీన ఇందుకూరుపేట మండలం కొత్తూరులో జివికె చిన్మయ విద్యాలయను ప్రారంభిస్తున్న జివికె గ్రూప్ అధినేత గునపాటి వెంకటకృష్ణారెడ్డి(జి.వి.కె.రెడ్డి), పక్కన చిన్మయ మిషన్ ప్రపంచాధినేత తేజోమయానంద

స్కూల్ ఎడ్యుకేషన్‌లో... వజ్రం
స్టూడెంట్ లైఫ్‌లైన్... రత్నం

K.V. RATNAM garu
EDUCATIONALIST

SSC-2013 ఫలితాలలో...
ఆంధ్రప్రదేశ్‌లోనే ఆణిముత్యం

STATE'S EVER BEST MARK
595 / 600
P. VENKATA SAI
HT. No. 11171052
2010-11 SSC ఫలితాలలో...
ఎ.పి. స్కూల్ సెకండరీ బోర్డు చరిత్రలో
సువర్ణ మార్కులతో స్థిరస్థాయిగా నిలిచేలా
తిరగరాయలేని చరిత్ర సృష్టించిన
"రత్నం"

GPA 10/10 D. SRIKANTH H.T. No.1319124400
GPA 10/10 S. SAI SRILATHA H.T. No.1319126345
GPA 10/10 S.V.S. SRI HARSHA H.T. No.1319126659

ఈ ఘన విజయాలు సాధించిన మా విద్యార్థులకు, ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

9.8/10 55 మంది విద్యార్థులు
9.7/10 94 మంది విద్యార్థులు
9.5/10 100 మంది విద్యార్థులు
9.3/10 106 మంది విద్యార్థులు
9.2/10 100 మంది విద్యార్థులు
9.0/10 97 మంది విద్యార్థులు

అడ్మిషన్ల కొరకు సంప్రదించండి

RATNAM RESIDENTIAL HIGH SCHOOL
Day & Residential
Pidathapolur, NELLORE.
Cell : 9440935209, 9248048090

RATNAM PUBLIC SCHOOL
Day & Residential
Dhanalakshmi Puram, NELLORE.
Cell : 9440658301

RATNAM HIGH SCHOOLS

| | | | |
|---|---|---|---|
| ATMAKUR | : 9951327340 | Saraswathi Nagar | : 9246433550 |
| Haranathapuram (Day & Residential) | : 9866965577 | Dargamitta | : 8520968040 |
| | | Magunta Lay-out | : 9963014407 |
| Lakshmipuram | : 7702000050 | Rithwik Enklave | : 7207334226 |
| Peddabazar | : 7702000060 | Vedayapalem | : 9399979202 |
| A.C. Nagar | : 7702000054 | Podalakur Road | : 9949713113 |
| | | Gayatri Nagar | : 9948835483 |
| GUDUR | : 7702000063 | KAVALI | : 9346460027 |
| BUCHI | : 7702333325 | KOVURU | : 7702000070 |

రత్నం స్కూల్స్
నెల్లూరు
డే & రెసిడెన్షియల్ స్కూల్స్

PDF Compressor Free Version





# ఎమ్మెల్యేలుగా నాలుగేళ్లు

## ఏం చేశారు.. ఎంత సాధించారు!




ఎమ్మెల్యేగా గెలిచామా... అసెంబ్లీకి పోయామా... అధ్యక్షా! అని అరిచామా... ఇంటికొచ్చి తొంగున్నామా... ఇది కాదు ముఖ్యం. ఎమ్మెల్యేగా ఏం సాధించాం, ఎంత సాధించాం, ఎంతమందికి పనిచేసాం... ఇదీ ముఖ్యం.








2009లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నెల్లూరు పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మేకపాటి రాజమోహన్‌రెడ్డిని గెలిపించాం. ఇక ఎమ్మెల్యేలుగా తెలుగుదేశం నుండి 5మంది (వెంకటగిరి– కురుగొండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట - పరసా రత్నం, గూడూరు - బల్లి దుర్గాప్రసాద్, కోవూరు - నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, కావలి - బీద మస్తాన్‌రావు), కాంగ్రెస్ నుండి నలుగురు (ఆత్మకూరు - ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరురూరల్ - ఆనం వివేకానందరెడ్డి, సర్వేపల్లి - ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి - మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి)లు, ప్రజారాజ్యం నుండి ఒకరు (నెల్లూరుసిటీ - ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి) గెలుపొందారు. జగన్ వైకాపా పార్టీ వల్ల మధ్యలో నెల్లూరు లోక్‌సభ, కోవూరు, ఉదయగిరి అసెంబ్లీలకు ఉపఎన్నికలు వచ్చినా పాతవాళ్లే ఎన్నిక కావడం జరిగింది.

ఎంపీగా, ఎమ్మెల్యేలుగా మనవాళ్లు నాలుగేళ్లు పూర్తి చేసుకున్నారు. వీరిలో మేకపాటి సోదరులు, ఆనం సోదరులు, బల్లి 'దుర్గాప్రసాద్, పరసా రత్నం, ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాత ప్రజానేతలే! ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, బీద మస్తాన్‌రావులు తొలిసారి ఎమ్మెల్యేలయ్యారు. ఇంకో ఏడాదిలో వీరి పదవీకాలం పూర్తికాబోతుంది. వీరిలో ఇద్దరు ముగ్గురు తప్ప మిగిలిన వాళ్లంతా వచ్చే ఎన్నికల రేసులోనూ నిలిచేవాళ్లే. మరి ఎవరెవరు ఏం చించారని రేపు ప్రజల ముందుకు వెళతారు? వీరిలో ఎవరెవరు తమ పెర్ఫార్మెన్స్ చూపించారో చూస్తే...

మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డునివ్వొచ్చు. రాపూరుకు ఆయన రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసారు. కాని (మిగతా 9వ పేజీలో)



## ఈసారైనా 'కమీషన్'దక్కేనా?

**తమను బిడ్డలు వదిలేసిపోతే తల్లిదండ్రులెంతగా బాధపడతారో, పదవులు తమను వదిలిపోతే రాజకీయనాయకులు అంతగా బాధపడతారు. పదవులు లేకపోతే ఆ బాధ క్యాన్సర్ కన్నా భయంకరంగా వుంటుంది.**

ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్‌పార్టీలో పదవులు లేక చాలామంది నాయకులు విలవిలలాడుతున్నారు. ఒకసారి పదవి రుచి మరిగాక ఎవరికైనా కూడా ఖాళీగా కూర్చోవాలంటే కష్టమే! మాజీమంత్రి శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ పరిస్థితి కూడా అదే విధంగా వుంది. పదేళ్లపాటు ఆమె వెంకటగిరి ఎమ్మెల్యేగా పనిచేసారు. ఐదేళ్లు మంత్రిగా వున్నారు. ఇక పదవీ లాలస ఎంత పెరిగి వుంటుందో వేరేచెప్పాలా?

అలాంటామె 2009ఎన్నికలలో ఓడిపోయింది. రాజకీయ నిరుద్యోగినిగా మిగిలింది. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి చురుకుగా రాజకీయాలు నడిపే స్థితిలో లేడు. కొడుకు రాంకుమార్‌రెడ్డి చూస్తే రాజకీయంగా ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నాడు. నేదురుమల్లి వర్గం నుండి చూస్తేనా... క్రమక్రమంగా ఒక్కొక్కరు జారుకుంటున్నారు. ఈ సమయంలో మిగిలిన వారినైనా నిలబెట్టుకోవాలంటే చేతిలో ఏదో ఒక పదవి వుండాలి. అందుకే ఆమె మొదటి నుండి మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ పదవి కోసం ప్రయత్నిస్తుంది. ఐదు నెలల క్రితం ఆమెకు ఈ పదవి ఖరారైంది కూడా! అధికార భాషా సంఘం ఛైర్మెన్‌గా మండలి బుద్ధప్రసాద్‌తో పాటు మహిళా కమీషన్ ఛైర్మెన్‌గా రాజ్యలక్ష్మిని నియమించడం జరిగింది. ఇది తెలిసి ఆనం సోదరులు అడ్డుచక్రం వేసారు. రాజ్యలక్ష్మికి పదవి ఆగిపోయింది.

ఇప్పుడు నామినేటెడ్ పదవుల భర్తీకి సీఎం శ్రీకారం చుట్టాడు. ప్రస్తుతం కిరణ్‌కు ఆనంకు మధ్య బాగా రగులుతోంది. ఆనం వారిమీదున్న కసితో సీఎం కిరణ్ మహిళా కమీషన్ ఛైర్మెన్ పదవికి రాజ్యలక్ష్మి వైపే మొగ్గుచూపే అవకాశాలున్నాయి. మరి ఈసారి కూడా ఆనం సోదరులు అడ్డుకోగలరో లేదో చూడాలి.



## కత్తులమీద 'మురళీ'కి నాట్యమే!

*నూటపాతికేళ్ల కాంగ్రెస్‌లో, ముప్పైఏళ్ల తెలుగుదేశంపార్టీలో లేనన్ని వర్గవిభేదాలు, గ్రూపు పోరాటాలు, ముఠారాజకీయాలు జిల్లా వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీలో కనిపిస్తున్నాయి.*

మనకు తెలిసిన కాలంలోనే చూద్దాం. తెలుగుదేశంపార్టీ వాళ్లు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మూడుదఫాలు జిల్లా పార్టీ అధ్యక్షుడిని చేసారు. ఆయన ఓపికగా వుండి ఒప్పుకునివుంటే ఇంకో మూడు దఫాలు కూడా చేసేవాడు. ఆయన నావల్ల కాదనబట్టే బీద రవిచంద్రను అధ్యక్షుడిని చేసారు. కాంగ్రెసోళ్లు సి.వి.శేషారెడ్డిని 9ఏళ్లపాటు డీసీసీ అధ్యక్షుడుగా పెట్టడం చూసాం.

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పెట్టి రెండేళ్లయ్యింది. ఇంత తక్కువ కాలానికే ఒకసారి పార్టీ కన్వీనర్‌ను మార్చాల్సివచ్చింది. దీనిని బట్టి చూస్తేనే తెలుస్తుంది జిల్లా వైకాపాలో వర్గ రాజకీయాలు ఏ స్థాయిలో వున్నాయనేది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లా కన్వీనర్‌గా వున్నంతవరకు జిల్లా మొత్తానికి పార్టీ కార్యాలయం వుండింది. ఆయన రాజీనామా చేసాక ఆ కార్యాలయం కూడా పోయింది.

మేరిగ మురళీధర్ ఇప్పుడు పార్టీకి కొత్త కన్వీనర్! మేకపాటి అండతో కన్వీనర్‌గా వచ్చాడు. ఆయనది అధిష్టానం ఎంపిక కాదు. మేకపాటి సోదరులు పట్టుబట్టి పెట్టారు. కాబట్టి ఆయనకు ప్రత్యర్థివర్గం నుండి సహకారం అందడం అనుమానమే! పార్టీ జిల్లా కన్వీనర్‌ను కూడా వాళ్లు పెద్దగా లెక్క చేయకపోవచ్చు. నెల్లూరుసిటీ, నెల్లూరురూరల్, సర్వేపల్లి, వెంకటగిరి, కావలి... మెజార్టీ స్కోరు మేకపాటి వ్యతిరేకవర్గానిదే! సూళ్లూరుపేట, గూడూరు ఏ వర్గం కోటాలోనూ చేరవు. అటు మేకపాటి, ఇటు కాకాణి వర్గాల మధ్య మురళీ నలగక తప్పదు. రాబోయేది ఎన్నికల సీజన్. పార్టీ కార్యక్రమాలు, ఖర్చులు ఎక్కువగా వుంటాయి. సమన్వయం లేకపోతే నెగ్గుకురావడం కష్టమే!


అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
- సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
- ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము. ఆదివారం షాపు గలదు.



శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము
సూళ్ళూరుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా. ఫోన్. 08623 - 242076.
బ్రహ్మోత్సవ ఆహ్వానము
తేది 30-05-2013 గురువారము నుండి తేది 05-06-2013 బుధవారము వరకు

కార్యక్రమములు

| తేది | వారము | సమయము | ఉత్సవ వివరములు |
|---|---|---|---|
| 30-05-2013 | గురువారము | | బలిహరణ, సుడిమాను ప్రతిష్ఠ |
| 31-05-2013 | శుక్రవారము | సా॥ గం॥ 4-00 లకు | సుఖ్ఖ ఉత్సవము |
| | | రా॥ గం॥ 9-00 లకు | అశ్వ వాహనము, గ్రామోత్సవం |
| 01-06-2013 | శనివారము | సా॥ గం॥ 4-00 లకు | సుఖ్ఖ ఉత్సవము |
| | | రా॥ గం॥ 9-00 లకు | మహిషాసురమర్ధన, సింహవాహనం, గ్రామోత్సవం |
| 02-06-2013 | ఆదివారము | సా॥ గం॥ 4-00 లకు | సుఖ్ఖ ఉత్సవము |
| | | రా॥ గం॥ 9-00 లకు | నందిసేవ, గ్రామోత్సవం |
| 03-06-2013 | సోమవారము | రా॥ గం॥ 7-00 లకు | తెప్పోత్సవము |
| | | రా॥ గం॥ 9-00 లకు | గ్రామోత్సవం |
| 04-06-2013 | మంగళవారము | రా॥ గం॥ 9-00 లకు | శయనసేవ, గ్రామోత్సవం |
| 05-06-2013 | బుధవారము | రా॥ గం॥ 9-00 లకు | పుష్పపల్లకీ సేవ |

భక్తులెల్లరూ విచ్చేసి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా మనవి
వాకాటి నారాయణరెడ్డి
ఎమ్మెల్సీ, నెల్లూరు
డా॥ పరసా వెంకట రత్నయ్య
ఎమ్మెల్యే, సూళ్ళూరుపేట
ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి
ఛైర్మన్
పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి
కార్యనిర్వహణాధికారి
పాలకవర్గ సభ్యులు:
వాసంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి
బైరి పార్థసారథిరెడ్డి
మాదరపాక జగన్మోహన్
కట్టా సుబ్రమణ్యం
ఉప్పూరు వేదగిరిరెడ్డి
విన్నమాల సరస్వతి
అట్రంబాక దొరబాబురెడ్డి
అయితా శ్రీధర్
ఎక్స్ అఫిషియో, సన్నిశెట్టి మధుసూధన్

ప్రతిరోజు సాయంత్రం నాదస్వర విద్వాంసులచే మంగళవాయిద్య కచ్చేరీలు, గరగ నృత్యములు, మయూరి నాట్యములు, కీలు గుఱ్ఱములు, చిత్ర విచిత్ర బాణాసంచా వేడుకలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగును. దేవాలయ ఆవరణమును నవరంగుల విద్యుద్దీపతోరణాలతో అలంకరించబడును. శోభాయమానమైన పుష్పాలంకారములతో శ్రీ అమ్మవారి గ్రామోత్సవములు జరుగును.

PDF Compressor Free Version



# పదిలో ప్రతిభ చూపారు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నెల్లూరుజిల్లా విద్యార్థులు గణనీయమైన రీతిలో ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం కంటే 0.34శాతం పెం..ఎదలతో 87.35శాతం ఉత్తీర్ణత నమోదయింది. అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఎవరూ ఎవరికీ తీసిపోని విధంగా మెరుగైన ఫలితాల్నే సాధించారు. జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలల్లో 10కి 10 పాయింట్లు సాధించి ఉదయగిరి మండలం అప్పసముద్రం జడ్పీ హైస్కూలు విద్యార్థి విష్ణువర్ధన్‌రెడ్డి ప్రథముడిగా నిలువగా ప్రైవేటు పాఠశాలలో నేతాజీ పైలట్ హైస్కూలు విద్యార్థిని యాసిన్, రవీంద్రభారతి విద్యార్థిని దీప్తి, ఓవెల్ స్కూల్ విద్యార్థి సంజయ్ భార్గవ్, ఎస్ఆర్‌కె స్కూలు విద్యార్థిని శాఖమూరి హర్షితలు 10కి 10పాయింట్లతో సత్తా చాటారు.

## రత్నం జయకేతనం

నెల్లూరు, తిరుపతిల్లోని రత్నం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ముగ్గురు 10కి పది పాయింట్లు సాధించి ఎ1గ్రేడ్‌లో నిలువగా 9.8పాయింట్లతో 54మంది, 9.7పాయింట్లతో 94మంది, 9.5పాయింట్లతో 100 మంది, 9.3పాయింట్లతో 106మంది, 9.05 పాయింట్లతో 554మంది విద్యార్థులు జయ కేతనం ఎగురవేసారు. ఈ విజయానికి కారణమైన తమ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను రత్నం విద్యాసంస్థల జి.ఎం. రామ్మూర్తినాయుడు అభినందించారు.

## ఎస్ఆర్‌కె హవా

అత్యంత ప్రతిభ కనబరచిన ఎస్ఆర్‌కె స్కూలు విద్యార్థిని శాఖమూరి హర్షిత 10కి 10పాయింట్లు సాధించి ఎ1 గ్రేడులో నిలువగా 9.8పాయింట్లతో 8మంది, 9.7పాయింట్లతో 15 మంది, 9.5పాయింట్లతో 19మంది, 9.3పాయింట్లతో 17మంది, 9.2 పాయింట్లతో 13మంది, 9పాయింట్లతో 87మంది 98శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పి.కృష్ణమూర్తి ఆనందాన్ని వ్యక్తం చేసారు.

## బెస్ట్ మోడరన్

సాంప్రదాయ బద్ధంగా నెల్లూరు సరస్వతినగర్‌లోని మాడరన్ స్కూల్ ఈ సంవత్సరం కూడా నూరుశాతం ఫలితాలు సాధించింది. 37మందికి గాను అందరూ ఉత్తీర్ణులుకాగా వారిలో 26మంది ఎ1 గ్రేడ్‌ను, 7మంది ఎ2 గ్రేడ్‌ను సాధించడం విశేషం. టి.జయంతి 9.7మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా మోడరన్ తన ప్రతిష్టను నిలుపుకుంది.

## నారాయణ విజృంభణ

జిల్లాలో 13 పాఠశాలలు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థ విలువైన ఫలితాలను సాధించి విద్యార్థుల ఉత్తీర్ణతతో విజృంభించింది. వాటిలో నాలుగు పాఠశాలల్లో 100శాతం, రెండు పాఠశాలల్లో 99శాతం, ఏడు పాఠశాలల్లో 98.9శాతం ఉత్తీర్ణత సాధించినట్లు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి సంతోషంగా ప్రకటించారు.

## మైథిలి హైస్కూల్ మెరుపులు

మొత్తం 38మంది విద్యార్థులకు 38మంది ఉత్తీర్ణత సాధించడం విశేషమైతే 9.8పాయింట్లతో కె.జీవిత, 9.7పాయింట్లతో పి.గ్రీష్మ, 9.5పాయింట్లతో 5 మంది, 9పాయింట్లతో 17మంది ఎగ్రేడులో నిలవడం అద్భుతమని పాఠశాల కరస్పాండెంట్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఎల్ఎల్ఎఫ్ విజయఢంకా

9.8పాయింట్లతో ఎం.సాయిలిఖిత, అనూజలు, 9.7పాయింట్లతో టి.గిరిధర్‌సాయి, వి.అనూష, వి.జాహ్నవిసాయి, డి.జి.ప్రవల్లికలు ఎ1గ్రేడులో నిలువగా 26మంది విద్యార్థులు 9పాయింట్లతో ఎగ్రేడులో నిలిచారు.

## అమెరికాలోని డల్లాస్ ఆలయం శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో

# 'బాలార్క' గానామృతం





తానా ఆహ్వానంతో అమెరికా వెళ్ళిన నెల్లూరీయులు ప్రముఖ శాస్త్రీయసంగీత గాయనీమణి జె.బాలార్క ఈనెల 18, 19, 20తేదీలలో డల్లాస్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో శ్రీవారి పవళింపుసేవలో తన గాన మాధుర్యంతో అలరించారు. 24, 25, 26తేదీలలో అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరంలో జరుగనున్న తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) 19వ ద్వైవార్షిక సభలలో పాల్గొనమని తానా ఆహ్వానించడంతో ఈనెల 12న ఆమె అమెరికా వెళ్ళారు. 9వ ఏటలోనే విజయవాడలో జరిగిన త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో గానామృతాన్ని పంచిన బాలార్క గత 27సంవత్సరాలుగా తన గాత్ర మధురిమతో వివిధ వేదికల ద్వారా రసజ్ఞులను పరవశింపజేస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలలో సంగీత ప్రదర్శనలిచ్చిన ఈమెకు అసమాన ప్రతిభ కలిగిన శిష్యబృందం వుండడం విశేషం. జాతీయ స్థాయిలో గణుతికెక్కిన ప్రతిభామూర్తి బాలార్క ఈరోజు అంతర్జాతీయ స్థాయిలో నెల్లూరు కీర్తిపతాకాన్ని ఎగురవేసేలా అమెరికాలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వర నీరాజనం చేయడం నెల్లూరుకు గర్వకారణం. ఈ ఉత్సవాలలో ప్రముఖ అన్నమాచార్య ప్రాజెక్టు సంగీతజ్ఞులు పారుపల్లి రంగనాథ్ తిరుపతి నియోజకవర్గ శాసనసభ్యులు, టిటిడి మాజీఛైర్మెన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



మనీస్కీం నిందితులపై వెంటనే ఛార్జిషీటు దాఖలు చేయాలని కోరుతూ గురువారం నెల్లూరు సిబిసిఐడి డీఎస్పీ వి.యస్.రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న మనీస్కీం వ్యతిరేక న్యాయపోరాట కమిటీ కన్వీనర్ మందా బాబ్జీ, ఇతర కమిటీ సభ్యులు.


# ఆనంకు కోపం వచ్చింది

## ట్రాఫిక్ పోలీసులపై ఆగ్రహం



నెల్లూరు రూరల్ శాసన సభ్యుడు ఆనం వివేకానంద రెడ్డికి కోపం వచ్చింది. ట్రాఫిక్ పోలీసులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగలను, దోపిడీ దారులను, చైన్‌స్నాచర్లను వదిలేసి అమాయకులైన ద్విచక్రవాహనదారులపై, ఆటోడ్రైవర్లపై కేసులు రాస్తారా అంటూ మండిపడ్డారు. బుధవారం ఆనం వివేకానందరెడ్డి గాంధీబొమ్మకు వచ్చారు. ఆ ప్రాంతాన్నంతా పరిశీలించారు. కానిస్టేబుళ్ళు మోటార్‌బైక్‌లను, ఆటోలను ఆపి పత్రాలు, లైసెన్సులు పరిశీలించి అవి లేనివారిని ఎస్సై వద్దకు పంపుతున్నారు. ట్రాఫిక్ ఎస్సై సుబ్రహ్మణ్యం తన పనిలో ఏకాగ్రతతో కేసులు రాస్తున్నారు. అపరాధ రుసుమును వేస్తున్నారు. ఇదంతా గమనించిన వివేకా ఎస్సై వద్దకు వెళ్ళి ఆటోడ్రైవర్లు రోజంతా కష్టపడి ఆటోను నడిపి వచ్చిన డబ్బును ట్రాఫిక్ పోలీసులు కేసుల రూపంలో జరిమానాలు వేస్తే వారి కుటుంబాలను ఎలా పోషించుకోవాలంటూ ట్రాఫిక్ ఎస్సైపై మండిపడ్డారు. గాంధీసెంటర్‌లో కేసు రాస్తే... అదే వ్యక్తులపై విఆర్‌సీసెంటర్‌లో మళ్ళీ కేసులు రాస్తారు. ఇలా మీకు ఇష్టమొచ్చినట్లు రాస్తే వాళ్లెట్లా బ్రతకాలంటూ ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నా నోరు విప్పనీయకండి, జాగ్రత్తగా ఉండండంటూ హెచ్చరించారు. మరోసారి ఎవరైనా కేసులురాస్తే మాత్రం ఊరుకునేది లేదని వెళ్లిపోయాడు. ట్రాఫిక్ నేరాల నియంత్రణలో భాగంగానే తాము తనిఖీలు చేస్తుంటే ఎమ్మెల్యే వివేకా గ్రహించడం లేదంటూ కొందరు పోలీసులు అనడం కొసమెరుపు.

# కేంద్ర పర్యాటక సలహామండలిలో దొడ్ల వరదారెడ్డి



డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ప్రధాన సమన్వయకర్త దొడ్ల వరదారెడ్డి ఇటీవల కేంద్ర పర్యాటక సలహామండలి సభ్యులుగా ఎంపికయ్యారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ ఉత్తర్వుల మేరకు రెండేళ్లపాటు ఆయన ఈ విధులు నిర్వర్తిస్తారు. అఖిలభారత విమాన ప్రయాణీకుల సంఘం అధ్యక్షునిగా సేవలందిస్తున్న వరదారెడ్డి ప్రయాణ, పర్యాటక రంగాల్లో తనదైన శైలిలో చేస్తున్న విశేషకృషికి గుర్తింపుగా ఈ పదవి వరించింది. పర్యాటకానికి సంబంధించి వివిధ విధానపరమైన విషయాల్లో ఈ మండలి సలహాలు కేంద్ర పర్యాటకశాఖ స్వీకరిస్తుంది. మండలి ఛైర్మన్‌గా కేంద్ర పర్యాటకశాఖ సహాయమంత్రి చిరంజీవి వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా నెల్లూరీయులైన వరదారెడ్డి కేంద్రమంత్రి చిరంజీవి, రాజ్యసభసభ్యుడు తిక్కవరపు సుబ్బరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.


# క్యాన్సర్ హాస్పిటల్‌కు 5లక్షల విరాళం

నెల్లూరు పొదలకూరురోడ్డులోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్‌లో సర్జికల్ బ్లాక్, ఔట్‌పేషంట్ బ్లాక్‌ల నిర్మాణానికి భగవాన్ మహావీర్‌జైన్ ఛారిటబుల్‌ట్రస్ట్ ఈ నెల 22న రూ.5లక్షలు విరాళమిచ్చింది. ట్రస్ట్ సభ్యులు వినోద్‌జైన్, మోహన్‌లాల్‌జైన్, చంపాలాల్‌జైన్, గర్‌వర్చన్ జైన్‌లు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా వినోద్‌జైన్ మాట్లాడుతూ ఔట్‌పేషంట్ విభాగంతో పాటు 4కన్సల్టెన్సీ రూమ్‌లు, 12పడకల ఐసియూ, రెండు ఆధునిక ఆపరేషన్ థియేటర్‌లతో రూపుదిద్దుకుంటున్న భగవాన్ మహావీర్‌జైన్ బ్లాక్‌ను త్వరలో ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు.



PDF Compressor Free Version






## మరో సంగ్రామమెందుకు?

దర్శకరత్న డా॥దాసరి నారాయణరావు మహా భారతంలో కురుక్షేత్ర సంగ్రామాన్ని త్రీడీలో 5భాగాలుగా చిత్రీకరిస్తారట. నీతికి, అవినీతికి నేడు జరుగుతున్న సంగ్రామంలో ప్రజలు నలిగిపోతున్నారు. ఈ పరిస్థితులలో మరో సంగ్రామం (భారతంలోని కురుక్షేత్ర సంగ్రామం) ఎందుకు? నేటి యువతకు భారతంలోని పాత్రలను గురించి అవగాహనలేదు. చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు త్రీడీ 5భాగాలు ప్రేక్షకులకు మొహం మొత్తుతుంది. నేడున్న రాజకీయ పరిస్థితులలో దాసరి శల్యసారధ్యం చేసి నీతివంతమైన రాజకీయ పక్షం వహించి. అటు కేంద్రంలోనూ. ఇటు రాష్ట్రంలో సుపరిపాలన ఏర్పడేందుకు కృషిచేసి ఆయన సత్తా చాటాలి.

కురుగూరు రంగనాథం, నెల్లూరు.

## స్త్రీలను బతకనీయరా?

గాంధీజీ పిచ్చి కలలు కన్నాడు... ఆడది అర్ధరాత్రి వీధుల్లో తిరగాలని. మహిళ ఒంటరిగా కనిపిస్తే చాలు మగాళ్లు మృగాళ్లవుతున్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాలతో దేశమంతటా అశ్లీలత తాండవిస్తుంది. ఆడజన్మ వద్దనుకునే రోజులు వచ్చాయి. ఎవరైనా అత్యాచారానికి పాల్పడితే పోలీసు కేసులను పక్కన పెట్టి అక్కడే రాళ్లతో కొట్టి చంపే పరిస్థితి రావాలి. అంగచ్ఛేధన చేయాలి. పోలీస్టేషన్‌లలో రంపాలు పెట్టి గొంతులు కోయాలి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## ఈ తీర్పు కళ్లు తెరిపిస్తుందా?

మత పార్టీగా ముద్రపడినా దేశ సుస్థిరతకు కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఒకటుందని ఎదురు చూస్తున్న తరుణంలో ఆ పార్టీ కూడా అధోగతి బాట పట్టింది. గతంలో పార్టీని తుడిచిపెట్టిన రాజ్‌నాథ్‌సింగ్‌కే మళ్ళీ అధ్యక్షపీఠం కట్టబెట్టారు. కర్నాటక ఫలితాలు బీజేపీకి చెంపపెట్టు. సుస్థిరత, అభివృద్ధికే కర్నాటక ప్రజలు ఓట్లేసారు గాని రాహుల్‌గాంధీకో, నరేంద్ర మోడీకో కాదు.

ఎన్.రామచంద్రారెడ్డి, చెన్నై.

## 'ప్రభా'తం

దేశంలో జాతీయపార్టీలు బలహీనపడేకొద్దీ జాతీయవాదం కూడా బలహీనపడుతుంది. జాతీయవాదం బలహీనపడే కొద్దీ ప్రాంతీయపార్టీలు పటిష్టమవుతున్నాయి. ప్రాంతీయపార్టీలు పటిష్టమయ్యేకొద్దీ ప్రాంతీయవాదం బలపడి జాతీయ భావానికి, జాతి సమగ్రతకు చేటుగా మారుతుంది. నా రాష్ట్రం బాగుంటే చాలు, నా దేశం ఏమైపోయినా ఫర్వాలేదు అనే ధోరణికి రాష్ట్రప్రభుత్వాలు వస్తాయి. అప్పుడు రాష్ట్రాల మధ్య ప్రాంతీయ అసమానతలు చెలరేగి ఎవరికి వాళ్లుగా ప్రత్యేక డిమాండ్లతో దేశాన్ని ఛిన్నాభిన్నం చేయడానికి వెనుకాడరు.

కాంగ్రెస్, జనతాపార్టీ, జనతాదళ్, వామపక్షాలు, బీజేపీ... భారతదేశ రాజకీయ చరిత్రలో చెప్పుకోదగిన జాతీయపార్టీలు కాంగ్రెస్ వ్యతిరేకత మీద వచ్చిన జనతా పార్టీ, జనతాదళ్‌లు ఎంత వేగంగా పుట్టాయో అంతకంటే వేగంగా తెరమరుగయ్యాయి. ఇక వామపక్షాలు సంగతి చూస్తే... వారి బలమంతా రెండుమూడు రాష్ట్రాలలోనే! ప్రతి లోక్‌సభ ఎన్నికలలోనూ వారికంటే కొన్ని ప్రాంతీయపార్టీలు సాధించే సీట్లే ఎక్కువగా వుంటున్నాయి. కాబట్టి జాతీయ రాజకీయాలలో వారి శక్తి ఎంత అనేది ఇక్కడే తేటతెల్లమవుతుంది. ఇంకా కొన్ని పార్టీలు జాతీయ హోదా కలిగివున్నా అవి జాతీయ రాజకీయాలను ఏ విధంగానూ ప్రభావితం చేయలేకపోతున్నాయి. ఏమైనా దేశంలో కాంగ్రెస్, బీజేపీలు, మాత్రమే జాతీయస్థాయి పార్టీలుగా చెప్పుకోవచ్చు. అయితే వీటిలో కూడా ఏ పార్టీకి లోక్‌సభ ఎన్నికలలో పూర్తిస్థాయి మెజార్టీని సాధించగల సామర్థ్యం లేదు. కాబట్టే దేశానికి సంకీర్ణ ప్రభుత్వాల బెడద తప్పడం లేదు. 1992లో రాజీవ్‌గాంధీ హత్యానంతరం ఏర్పడిన పి.వి.నరసింహారావు ప్రభుత్వం మాత్రమే సింగిల్‌పార్టీగా ప్రభుత్వాన్ని నడిపింది. అది కూడా రాజీవ్‌హత్యతో వెల్లువెత్తిన సానుభూతి వల్ల రెండో విడత పోలింగ్ జరిగిన స్థానాలలో కాంగ్రెస్‌కు అధికస్థానాలు వచ్చాయి. కాబట్టి బొటాబొటి మెజార్టీతో పి.వి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారు. రాజీవ్ హత్యకు గురికాకపోయివుంటే సంకీర్ణ ప్రభుత్వాల పరంపర అప్పటి నుండే ప్రారంభమై వుండేది. 1996నుండి చూస్తున్నాం... ప్రతి ఎన్నికలలోనూ కూటములే ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఒక పార్టీకి పూర్తి మెజార్టీ అనే ప్రశ్నే లేకుండా పోయింది. 544 లోక్‌సభ స్థానాలున్న భారత పార్లమెంట్‌లో మెజార్టీ మార్క్ సీట్లు సాధించాలంటే ఏ జాతీయపార్టీ అయినా దేశంలోని మెజార్టీ రాష్ట్రాలలో అధికారంలోనో, లేదా ప్రతిపక్షంలోనో వుండాలి. ముఖ్యంగా అధిక లోక్‌సభ స్థానాలు కలిగిన పెద్ద రాష్ట్రాలు జాతీయ పార్టీల గుప్పిట్లో వుండాలి. కాని దేశంలోని అన్ని పెద్ద రాష్ట్రాలు ఎక్కువగా ప్రాంతీయపార్టీల చేతుల్లో వున్నాయి. కాబట్టే జాతీయపార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు మరింత బలహీనంగా తయారయ్యాయి.

కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనేది ఒకప్పుడు ఉత్తరప్రదేశ్ శాసిస్తుండేది. ఒకనాడు ఆ రాష్ట్రంలో 80లోక్‌సభ సీట్లుండేవి. ఉత్తరాంచల్ పేరుతో ఆ రాష్ట్రాన్ని చీల్చినా 60లోక్‌సభ స్థానాలతో ఆ రాష్ట్రానిదే పైచేయి. ఈ రాష్ట్రంలో చాలాకాలం కాంగ్రెస్సే రాజ్యమేలింది. అయోధ్య వివాదంతో వచ్చిన బీజేపీ ఇక్కడ కాంగ్రెస్‌ను తరిమికొట్టగలిగింది. కాని ఎక్కువకాలం ఈ పార్టీ నిలవలేకపోయింది. జాతీయ హోదా సాధించిన బిఎస్పీ, ప్రాంతీయ పార్టీ అయిన సమాజ్‌వాది పార్టీలు యూపీని గుప్పిట్లో పెట్టుకున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు ఇక్కడ మూడు, నాలుగు స్థానాలకే పరిమితమయ్యాయి. బీహార్‌లోనూ కాంగ్రెస్‌కు సీన్ లేదు. ఇక్కడ ఆర్జేడీ చాటున ఆ పార్టీ మనుగడ సాగిస్తుంది. బీజేపీ కూడా మరో ప్రాంతీయపార్టీ దళ్(యు) పొత్తుతో ఇక్కడ నెట్టుకొస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ జెండా పాతింది. ఇక్కడ ప్రతిపక్షంగా వామపక్షాలున్నాయి. కాంగ్రెస్ నామమాత్రంగా వుండగా బీజేపీ ఉనికి అంతంతమాత్రమే. తమిళనాడులో కాంగ్రెస్, బీజేపీ రెండూ నామమాత్రమే. ఇక్కడ ప్రాంతీయ పార్టీలైన అన్నాడిఎంకె, డిఎంకెలదే హవా. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే బీజేపీ లేదు. ఇప్పటివరకు కాంగ్రెస్ వుంది గాని, ఇకముందు అనుమానమే! చెప్పుకోదగ్గ పెద్ద రాష్ట్రాలలో కర్నాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్, బీజేపీలు పోటాపోటీగా వున్నాయి. ఒరిస్సాలో సైతం కాంగ్రెస్ దెబ్బతినిపోగా ప్రాంతీయపార్టీ బిజూజనతాదళ్ రాజ్యమేలుతుంది.

పెద్ద రాష్ట్రాలు ఎక్కువగా ప్రాంతీయపార్టీల చేతుల్లోనే వున్నాయి. జాతీయ పార్టీలు ఇక్కడ నామమాత్రంగా మిగులుతున్నాయి. దీంతో జాతీయ రాజకీయాలలో జాతీయ పార్టీల ప్రభావం పడిపోతుంది. ప్రాంతీయపార్టీలతో ప్రాంతీయతత్వం పెరిగి జాతీయ భావానికి తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశముంది. రాబోయేకాలంలో కూడా ఇదే జరగబోతుంది! ఇది సత్యం.



### బలహీనపడుతున్న జాతీయవాదం

దేశంలో జాతీయ పార్టీలు నానాటికి బలహీనవడుతున్నాయి. ప్రాంతీయపార్టీల స్థాయికి చేరుతున్నాయి. దీనివల్ల జాతీయవాదం బలహీనపడుతూ ప్రాంతీయవాదం పటిష్టమవుతుంది. భవిష్యత్తులో పెద్ద ప్రాంతీయపార్టీలదే రాజ్యమైతే రాష్ట్రాల మధ్య సమతుల్యం దెబ్బతినే అవకాశముంది.

## 'అంతర్'జాతీయం

- కార్మికులకు నెలకు కనీసం వెయ్యిరూపాయలు పింఛన్ చెల్లించాలని, సమాచారహక్కు పని హక్కుల మాదిరిగానే కార్మికులకు పనిహక్కు చట్టాన్ని తేవాలని భారత కార్మిక సదస్సు డిమాండ్ చేసింది.
- కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 28మందితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసారు. వీరిలో 20మంది కేబినెట్ మంత్రులు కాగా 8మంది సహాయ మంత్రులు.
- పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్‌పై నమోదైన మానవహక్కుల ఉల్లంఘన కేసును అమెరికాలోని విస్కాన్సిన్ డిస్ట్రిక్ట్ కోర్టు తోసి పుచ్చింది. న్యూయార్క్‌కు చెందిన సిక్కు సంస్థ ఎస్‌జెఎఫ్ ఆయన మీద కేసు దాఖలు చేసింది.
- భారత పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని లీకెకియాంగ్ గౌరవార్థం భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆదివారం తన ఇంట్లో విందు ఏర్పాటు చేసారు. ఇరు దేశాల మధ్య శాంతి సామరస్యాలు లేకుంటే ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినే అవకాశాలున్నాయని ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ పేర్కొన్నారు. చైనా ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక లీకెకియాంగ్ తన తొలి పర్యటనకు భారత్‌ను ఎంచుకోవడం విశేషం.
- అమెరికాలో నిర్వహించే ఒక లాటరీలో ఓ వ్యక్తి రికార్డు స్థాయిలో 590.5 మిలియన్ డాలర్లు (3266)కోట్లు గెలుచుకున్నాడు. ఫ్లోరిడాలో రెండు డాలర్లు పెట్టి ఓ వ్యక్తి ఈ లాటరీ టిక్కెట్ కొన్నాడు. అతని వివరాలు వెల్లడించాల్సి వుంది.
- అమెరికాలోని భారత సంతతి యువతి ఈశా ఖరే కేవలం 20సెకన్లలోనే సెల్ బ్యాటరీని ఛార్జింగ్ చేసే చిన్న పరికరాన్ని తయారుచేసింది. ఈ ఆవిష్కరణకుగాను ఇంటెల్ ఫౌండేషన్ "యంగ్‌సైంటిస్ట్" అవార్డుతో పాటు 27లక్షల నగదు ఈశాకు అందజేసింది.
- రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ సందర్శనకు 25రూపాయల ఫీజు నిర్ణయించారు. ఆగష్టు 1వ తేదీ నుండి ఇది అమలులోకి వస్తుంది. ఫిబ్రవరి, మార్చిలో మాత్రం ఈ ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదు.
- ఉత్తరప్రదేశ్‌లో మాయావతి హయాంలో జరిగిన స్మారక చిహ్నాలు, పార్కుల నిర్మాణంలో ఏకంగా 1410కోట్ల మేర అవినీతి జరిగిందని, లోకాయుక్త ఆధారాలతో సహా బయటపెట్టింది. మంత్రులు, అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనానికి తూట్లు పొడిచారని లోకాయుక్త వెల్లడించింది.
- పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు హామీద్‌కర్జాయ్‌కి భారత రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసారు. లవ్లీ యూనివర్శిటీ అందించిన తొలి గౌరవ డాక్టరేట్ ఇదే కావడం విశేషం. 20వ తేదీ ఈ కార్యక్రమం జరిగింది.
- దేశంలోని పట్టణ జనాభాలో 61%మంది ప్రధాని మన్మోహన్‌ని తప్పించాలని డిమాండ్ చేస్తున్నారని సిఎన్ఎన్-ఐబిఎన్ సర్వే వెల్లడించింది. ఈ ఆంగ్ల వార్తా ఛానెల్ 12నగరాల్లో ఒపీనియన్ పోల్ నిర్వహించగా దేశం తదుపరి ప్రధానిగా 38%మంది నరేంద్రమోడీ వైపు మొగ్గుచూపారు. కేవలం 14%మంది మాత్రమే రాహుల్‌గాంధీకి ఓటు వేశారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- ప్రజాస్వామిక విప్లవం రావాలి. - సురవరం సుధాకర్‌రెడ్డి.
వ్యాఖ్య :- **రష్యాలో వచ్చింది... ఇక చైనాలో రావాలంటారు.**

వార్త :- గృహనిర్మాణ సంస్థలో అవినీతిని సహించం. - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.
వ్యాఖ్య :- **ఇంకెక్కడైనా సహిస్తారన్నమాట.**

వార్త :- కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వదు. - టీ-కాంగ్ ఎంపీలు.
వ్యాఖ్య :- **ఆ చేదునిజం ఇప్పటికి తెలుసుకున్నారా!**

వార్త :- ప్రధానిది మౌనముని తీరు. - సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని.
వ్యాఖ్య :- **మాట్లాడి తేనిపోని సమస్యలు తెచ్చుకోవడమెందుకని ఆయన ఉద్దేశ్యం.**

వార్త :- మూతపడేది టీడీపీయే. - వైసిపినేత నల్లా సూర్యప్రకాశ్.
వ్యాఖ్య :- **ఖాయిలా పరిశ్రమలాగానన్నమాట.**

వార్త :- 76సార్లు ఢిల్లీ వెళ్లి ఏం ఉద్ధరించారు. - సీఎంకు కిషన్‌రెడ్డి ప్రశ్న.
వ్యాఖ్య :- **విమానసంస్థలను ఉద్ధరించారుగా!**

వార్త :- దారితప్పిన రాష్ట్రాన్ని బాగుచేద్దాం. - మినీమహానాడులో లోకేష్.
వ్యాఖ్య :- **తండ్రి టైంలో దారితప్పిన రాష్ట్రాన్ని బాగుచేయడానికి తనయుడొచ్చాడండీ!**

వార్త :- బాబు అడిగితే వేటు వేస్తారా! - సహచర మంత్రుల వద్ద సబిత, ధర్మాన ఆవేదన.
వ్యాఖ్య :- **మరి కాంగ్రెస్ నిలబడి వుందంటే ఆయన పుణ్యమే కదా... ఆ ఋణం తీర్చుకోవద్దా?**

వార్త :- అక్రమ మైనింగ్‌ను అడ్డుకోండి. - మంత్రి గల్లా అరుణ.
వ్యాఖ్య :- **అంటే పూర్తిగా మైనింగ్‌నే ఆపేయమనా?**

వార్త :- మూడోకూటమిపై బాబు ఆశలు.
వ్యాఖ్య :- **మూడో కూటమి పెట్టాలనుకుంటున్న వాళ్లకు మాత్రం ఆయన మీద ఆశలు లేవు.**

వార్త :- కాంగ్రెస్‌లో బాబు హవా. - శోభా నాగిరెడ్డి
వ్యాఖ్య :- **తెలుగుదేశంలో కంటే ఆయనకు కాంగ్రెస్‌లోనే ఆదరణ బాగున్నట్లుంది.**

వార్త :- బాబు నీతిమంతుడా? - మంత్రి కన్నా.
వ్యాఖ్య :- **రాజకీయాల్లోకి దిగాక నీతి అనే పదాన్ని ఎవరైనా గుర్తు పెట్టుకుంటారా?**

# నెల్లూరు కబుర్లు

## శ్రీవారి సేవలో వివేకా



నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పూర్తి ఆరోగ్యవంతుడై హైదరాబాద్ నుండి నెల్లూరుకు తిరిగి రావడం తెలిసిందే! వివేకాకు వేంకటేశ్వరస్వామితో అనుబంధమెక్కువ. అంతకుముందు నెలకోసారన్నా ఆయన వద్దకెళ్లి దర్శించి తన బాధలు చెప్పుకుంటుండేవాడు. కాని ఆరు నెలలుగా వివేకాకు వెంకన్న దర్శనం లేదు. అనారోగ్య కారణాలతో తిరుమలకు వెళ్లలేకపోయాడు. ఇలా బాగై వచ్చాడోలేదో మంగళవారం రాత్రి తిరుమలకు వెళ్లాడు. బుధవారం ఉదయం స్వామి వారిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. స్వామి వారికి కల్యాణోత్సవం కూడా జరిపించారు. వెంకన్న దర్శనానికి ఇంత గ్యాప్ తీసుకోవడం ఇదే తొలిసారి!

## యువనేతలారా... ఇదేం పద్ధతి

పెద్దనాయకులు హుందాగా, గౌరవంగా మసలుకుంటుంటారు. రాజకీయాల్లో వున్నప్పుడు వినయవిధేయతలనేవి ఆభరణాల వంటివి. కాని ఈ కాలం పిల్లనాయకులు వాటిని పట్టించుకోవడం లేదు. మంత్రి, ఎమ్మెల్యే స్థాయి నాయకులు నేరుగా పేరుపెట్టి పిలవగానే నెల్లూరులో తాము పెద్ద కింగ్‌లమన్నట్లు ఫీలవుతున్నారు. ఈమధ్య కొందరు యువ కాంగ్రెస్ నాయకులు సుబేదారుపేటలోని ఓ హోటల్‌లో ప్రవర్తించిన తీరు వారి బాస్‌లకే మచ్చ తెచ్చేలా వుంది. ఓ యువకాంగ్రెస్ నాయకుడు, ఆయన స్నేహితులు బసోటా హోటల్‌లో రూం తీసుకున్నారు. అక్కడే మద్యం తాగారు. రాత్రి ఇంటికి పోయే సమయంలో వీరిలో ఒకరికి సిగరెట్ తాగాలనిపించింది. రూంబాయ్‌ని అగ్గిపెట్టె తెమ్మన్నారు. అతను అగ్గిపెట్టె తేవడం ఆలస్యమయ్యే సరికి దేవుడి పటాల ముందు వెలుగుతున్న దీపంతో సిగరెట్ వెలిగించుకున్నారు. కండకావరం పడితే మనిషికి ఏ స్థాయికి కళ్లు నెత్తి కెక్కుతాయనేదానికి ఇది ఉదాహరణ. వీళ్లు చేస్తున్న పాపపు పని చూసి అక్కడ హోటల్ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో ఆ సిబ్బందిపై మద్యం మత్తులో వున్న యువనాయకులు దాడి చేసారు. బాధితులు మూడోనగర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు వీరిపై కేసు నమోదుచేసారు.

## బస్సు పాస్.. ఫెయిల్!



ఆర్టీసీ బస్సు నష్టం పేరుతో విద్యార్థుల చదువుకోసం ప్రయాణించే బస్సు పాసులకే ఎసరుపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్సుపాసులను కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా రద్దుచేసి మరికొన్ని ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఇస్తున్న 90శాతం బస్సు పాసుల రాయితీలో 23.3శాతం రాయితీతో కోతపెట్టారు. దీంతో గ్రామీణ ప్రాంతాల నుండి వెళ్ళి చదువుకునే విద్యార్థులకు అగచాట్లు తప్పడం లేదు. కొత్త జీవోలతో విద్యార్థుల నెత్తిన బరువు మోపడంతో విద్యార్థి లోకమంతా కన్నెర్రజేస్తుంది.

విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు చదువుల బాటన్నారు. బడిబాటపై జోరుగా ప్రచారం చేశారు. విద్యార్థులను ఎలాగైనా చదివించాలని నిర్బంధ విద్యా చట్టం చేశారు. ఉచిత విద్య కోసంగా ఎన్నో మార్పులు చేర్పులు చేపట్టారు. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇన్ని చేసినా గ్రామీణ ప్రాంతాల నుండి సుదూరప్రాంతాలకెళ్ళి చదువుకునే విద్యార్థులపై ప్రభుత్వం ఆర్టీసీ బస్సు నష్టమంటూ విద్యార్థుల బస్సు పాసులకే ఎసరు పెట్టారని విమర్శలు వినవస్తున్నాయి.

## రోహిణి వస్తుంది... కాస్కోండి

రోహిణి అంటే ఎవరో సినిమా యాక్టరో, టీవీ యాంకరో అనుకునేరు. రోహిణికార్తె. ఈ కార్తె వస్తుందంటేనే జనాల గుండెల్లో కుంపట్లు రేగుతాయి. జనానికి బాగా గుర్తుండే కార్తెలు ఒకటి చిత్తకార్తె అయితే రెండోది రోహిణీకార్తె. చిత్త కార్తెలో చినుకులు కామన్. రోహిణికార్తెలో కాసే ఎండలకు రోళ్లు కూడా పగులుతాయంటారు. ఈ 25వ తేదీ నుండి రోహిణికార్తె మొదలై జూన్ 7 వరకు వుంటుంది. అసలే 46డిగ్రీల ఎండకాస్తుంది. రోహిణికార్తెలో ఉష్ణోగ్రతలు పెరగడమేకాక వడగాలులు సైతం తీవ్రంగా వుంటాయి. అసలే కరెంట్ కోతలు, మండే ఎండలతో ప్రజలు అల్లాడుతున్నారు. రోహిణికార్తెతో మరింతగా అల్లాడడం ఖాయం.

## రాజీవ్ వర్ధంతి

రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 21న నెల్లూరు దర్గామిట్టలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం దగ్గరగా గల రాజీవ్ గాంధీ విగ్రహానికి డీసీసీ ఇన్‌ఛార్జ్ చాట్ల నరసింహరావు, కాంగ్రెస్ నేతలు సి.వి.శేషారెడ్డి, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, బర్నాబాసు, కిలారి తిరుపతి నాయుడు, యువజన కాంగ్రెస్ నేత మేఘనాథ్‌సింగ్, ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు ముజీర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మంగిశెట్టి నిరంజన్, నాయకులు గుమ్మడి కల్యాణ్, చింతగుంట శ్రీను, చైతన్య, సురేష్, శర్మ తదితరులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు అలంకరించి దొడ్ల సుబ్బారెడ్డి జిల్లా ప్రధాన వైద్యశాలలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. నెల్లూరు బాలాజీనగర్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు షేక్ షమీమ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

## వైయస్సార్సీపీ ఉచిత వైద్యశిబిరం



నెల్లూరు వెంకటేశ్వరపురంలో ఈ నెల 19న ఎస్ఎమ్‌డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వైయస్సార్సీపీ నెల్లూరు నగర సమన్వయకర్త డా॥ పి.అనిల్‌కుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డా॥ కిషోర్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు డా॥ విజ్ఞాన్‌కుమార్, న్యూరాలజిస్ట్ డా॥ బేడిలు పాల్గొని రోగులకు వైద్యపరీక్షలు చేసి సూచనలిచ్చారు. ట్రస్ట్ బాధ్యులు, వైయస్సార్సీపీ నాయకులైన షేక్ దాదాసాహెబ్ పర్యవేక్షణలో ట్రస్ట్ సభ్యులు మందులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వైయస్సార్సీపీ నేతలు సయ్యద్ నిజాముద్దీన్, షేక్ సన్నేజాన్, జంషీద్, ముప్పసాని శ్రీనివాసులు, సంక్రాంతి కల్యాణ్, పోలంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దార్ల వెంకటేశ్వర్లు, లెక్కల వెంకురెడ్డి, జమీర్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటుధరల్లో జనరిక్ మందులు

ప్రజలకు అందుబాటులో అతితక్కువ ధరలకే జనరిక్ మందులను విక్రయించేందుకు రెడ్‌క్రాస్ సంస్థ కృషి చేస్తుందని సంస్థ ఇన్‌ఛార్జి, జాయింట్‌కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. మద్రాసుబస్టాండ్ సమీపంలో జిల్లా కోర్టు వద్ద వున్న జనరిక్ మందులషాపును మంగళవారం జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కావలి, గూడూరు, నగరంలోని స్టోన్‌హౌస్‌పేట, డిఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్లలో జనరిక్ మందులషాపులను ప్రారంభిస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎక్కువగా ఈ షాపులకు వస్తున్నారని, ఇతరులు కూడా ఇక్కడ కొనుగోలు చేసేందుకు అలవాటు చేసుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ పరీక్షలకు సంబంధించిన లేబొరేటరీని త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వెంకటసుబ్బయ్య, డాక్టర్ రమణయ్య పాల్గొన్నారు.

# సింహపురి సమాచారం

## కాంగ్రెస్, దేశం దోస్తీ... ప్రజలతో కుస్తీ!



రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుండడంతో జిల్లాలోని కాంగ్రెస్, టిడిపి కార్యకర్తల్లో అయోమయం నెలకొందని వైయస్సార్‌సిపి కావలి నియోజకవర్గ సమన్వయకర్త రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన జనదీవెన యాత్రలో భాగంగా ఊచగుంటపాళెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్టీ విధానాలను వివరించారు. ఇటీవల టిడిపి నిర్వహించిన మినీమహానాడుకు కావలిలోని 37వార్డులకు కలిపి 37మంది కార్యకర్తలు కూడా హాజరుకాలేదని ఎద్దేవాచేశారు. కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు ఏ పార్టీలో ఉన్నారని ఆ పార్టీ కార్యకర్తలే ప్రశ్నించడం చూస్తే నియోజకవర్గంలో ఆ పార్టీ పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. జగన్‌ను భారీ మెజార్టీతో సీఎం చేసుకునేందుకు ఎన్నికల కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టిడిపికి చెందిన పలువురు కార్యకర్తలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపీలో చేరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గోగుల వెంకయ్య, కార్యకర్తలు జగదీష్‌నాయుడు, కామినేని హేమంత్‌కుమార్, శేషారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, పీతల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య వర్ధంతి

పుచ్చలపల్లి సుందరయ్య పేద దళితుల అభ్యున్నతికి పాటుపడిన మహా గొప్పవ్యక్తి. సమాజంలో అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులకు ఆలయ ప్రవేశంగావించిన గొప్పనేత. మూడుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన సుందరయ్య అసెంబ్లీకి సైకిల్‌పై వెళ్ళి ప్రజాసమస్యలపై పోరాడిన ధీశాలి. భూపోరాటాలు, వీరతెలంగాణా పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప మేథావి. బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాల కోసం, బానిస బతుకులను విముక్తి చేసేందుకు తన జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహానేత. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య తన జీవితాన్ని పేదప్రజల కోసం అంకితం చేశారు. అలాంటి గొప్ప నాయకుడి జయంతి, వర్ధంతి సభలను ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా జరుపుకోవాలి. అదే మనం ఆయనకు ఇస్తున్న నిజమైన నివాళి. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం నగరం ఎరుపుమయం అయింది. వాడవాడలా సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిపియం సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జక్కా వెంకయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య ఉద్యమస్ఫూర్తితో కార్మికరాజ్యం సాధనే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. 24వ డివిజన్ సుందరయ్య కాలనీలో జరిగిన బహిరంగ సభలో జక్కా వెంకయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, నగర కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ షాహినాబేగం తదితర నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని పలుప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. బొల్లినేని ఆసుపత్రిసెంటర్ 12, 14 డివిజన్ల గౌడహాస్టల్ సెంటర్, 20వడివిజన్ సుందరలాడ్జి సెంటర్ ట్రైకాస్‌రోడ్డు సెంటర్, పెద్దబజార్, వెంకటేశ్వరపురం, 1, 50 డివిజన్ల జనార్ధన్‌రెడ్డికాలనీ సెంటర్, 49వ డివిజన్ రంగనాయకులపేట 46, 47డివిజన్ల సంతపేట, తూకమానుమిట్ట, కనకమహల్ సెంటర్, తదితర ప్రాంతాల్లో సిపియం నాయకుల సహపంక్తి భోజనాలు, చలివేంద్రాలను ఏర్పాటుచేసి సుందరయ్యకు నివాళులు అర్పించారు. కనకమహల్ సెంటర్ వద్దనున్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



PDF Compressor Free Version



# గ్రామీణ ప్రాంతంలో
# జివికె చిన్మయ



















నేటి సమాజంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న రంగం విద్యారంగం. పల్లెసీమ ప్రాంతంలో చదువుకుని పైచదువుల కోసం నగరాలకు, ఇంకా పైచదవుల కోసం ఇతర దేశాలకు నేటి యువత తరలిపోతుంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో అంతర్జాతీయంగా టెక్నాలజీ రంగంలో సంతరించుకుంటున్న అనూహ్య మార్పులవల్ల ఎక్కువశాతం విద్యార్థినీ విద్యార్థులు విద్యకు తొలి ప్రాధాన్యతనిస్తున్నారు. భవిష్యత్తులో ఏ విధంగా రాణించాలన్నా విద్యే మూలం అన్న సత్యాన్ని నేటి తరం గ్రహించారనడంలో సందేహం లేదు. మారుతున్న పరిణామాలు పరిస్థితులకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో మహానగరాలకే పరిమితమైపోయిన కార్పొరేట్ స్థాయి విద్యని మారుమూల పల్లెవాసులకు అందించాలనే సదాశయంతో భారీవ్యయంతో ఐదు యకరాల సువిశాల ప్రాంగణంలో నెల్లూరుజిల్లా ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో జి.వి.కె. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జివికె చిన్మయ విద్యాలయానికి రూపకల్పన చేశారు ప్రముఖ పారిశ్రామికవేత్త జి.వి.కె.రెడ్డి.

**అందరూ ఎదగాలి... - జి.వి.కె.**

నేను ఈ ఊర్లో పుట్టాను ఈ ఊర్లోనే పదవ తరగతి వరకు చదువుకున్నాను. ఈ ఊర్లోనే నా బాల్యాన్ని గడిపి పట్టుదలతో నా ప్రగతికి పునాది వేసుకుని ఇప్పుడు ఇక్కడి నుండి వెళ్లి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాను. నేను పుట్టిన ఈ ఊరిలో అందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకి వెళ్లాలి. అదే నా లక్ష్యం, అదే నా తపన, అదే నా ఆలోచన. అందుకే ఈ అధునాతన విద్యాదేవాలయాన్ని నా జన్మ స్థలంలో నా ఊరి ప్రజల కోసం అందిస్తున్నానంటూ తన ఉద్వేగ పూరితమైన ప్రసంగంలో జి.వి.కె.రెడ్డి పేర్కొన్నారు. గ్రామస్థాయిలోనే బాల్యం నుండి మంచి విద్యనూ, మంచి క్రమశిక్షణనూ, మంచి నడవడికనూ అలవర్చుకుని చిన్ననాటి నుండే ఒక లక్ష్యంతో రేపటిపౌరులను తీర్చిదిద్దడానికి వీలుగా అన్ని అవసరాలను జివికె చిన్మయ విద్యాలయ ప్రాంగణంలో ఏర్పరచామని జి.వి.కె అన్నారు. ఇక్కడి పిల్లలు రేపు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించినప్పుడే తమ ప్రయత్నానికి సార్థకత చేకూరుతుందని అన్నారు.

తన కుమారుడు సంజయ్ కూడా సేవాదృక్పథం కలిగిన వాడని, తనలాగే తన వారసుడు కూడా కొత్తూరు గ్రామ ప్రజల అవసరాలను తీర్చడానికి ఎప్పుడూ ముందుంటాడన్నారు.

**పిల్లలను పరిపూర్ణులుగా తీర్చిదిద్దడమే ధ్యేయం... - స్వామి తేజోమయానంద**

మే 18వ తేదీ శనివారం ఉదయం 8గంటలా 10 నిము

# ే కార్పొరేట్ విద్యతో
# య విద్యాలయ


















షాలకు కొత్తూరు గ్రామ ముఖద్వారం ప్రక్కనే అత్యంత సుందరంగా నిర్మించబడిన జివికె చిన్మయ విద్యాలయాన్ని చిన్మయ మిషన్ ప్రపంచ సారధి స్వామి తేజోమయానంద సువర్ణహస్తాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మనిషిని సంపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దేది విద్యే అని అన్నారు. మంచివిద్యను అందించగలిగితే మంచి బుద్ధులను నేర్పించగలిగితే, మంచిచెడులను చిన్నతనంలోనే చిన్నారుల మెదడులోకి పంపించగలిగితే వారిని పరిపూర్ణ జ్ఞానులుగా తీర్చిదిద్దగలమని అన్నారు. చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో స్కూలును నెలకొల్పి తన గ్రామ ప్రజల సువర్ణ భవిష్యత్తుకు బాటలువేసిన జి.వి.కె.రెడ్డి ధన్యజీవని అన్నారు. ఆయనకు చేదోడువాదోడుగా జివికె చేపట్టిన అన్ని కార్యక్రమాలకు చేయూత నందిస్తున్న ఇందిర జివికె, జి.వి.సంజయ్‌రెడ్డి లను స్వామి అభినందించారు. నాణ్యమైన, సంప్రదాయమైన విద్యావిధానాలతో చిన్మయ విద్యాసంస్థలు రాణిస్తున్నాయని, జివికె చిన్మయ విద్యాలయ కూడా అదే స్థాయిలో పురోగతిని సాధిస్తుందన్న నమ్మకం తనకుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్వామిజీతో సహా జి.వి.కె.రెడ్డితో పాటు ఆయన సతీమణి శ్రీమతి ఇందిరకృష్ణారెడ్డి, జి.వి.సంజయ్‌రెడ్డి, శ్రీమతి పింకీరెడ్డి, శ్రీమతి షాలినిరెడ్డి, జి.వి.కె.రెడ్డి సోదరులు జి.జనార్ధన్‌రెడ్డి, జి.రామ్మోహన్‌రెడ్డి వారి సోదరి శ్రీమతి నిర్మలరెడ్డి వేదికనలంకరించగా అనేకమంది వారి బంధువులు, గ్రామప్రజలు విద్యావేత్తలు పాల్గొన్నారు.

లా కమీషన్ మాజీసభ్యుడిగా, ఇన్‌కంటాక్స్ ట్రిబ్యూనల్ మాజీచైర్మెన్‌గా విశేష విషయపరిజ్ఞానం కలిగి నేడు జి.వి.కె.సంస్థలలో బోర్డ్‌ఆఫ్ డైరక్టర్స్‌లో ఒకడిగా కొనసాగుతున్న జి.కృష్ణమూర్తి ముందుగా కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ జి.వి.కె. ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాలను సభకు వివరించారు. సభా కార్యక్రమాన్ని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రస్తుతం జివికె చిన్మయా విద్యాలయ కరస్పాండెంట్‌గా కొనసాగుతున్న శ్రీమతి గీర్వాణీరెడ్డి నిర్వహించారు.

ఈ విద్యాప్రాంగణంలో నేటి తరానికి అవసరమైన అన్ని హంగులను ఏర్పాటు చేయడంలోనూ, విశాలమైన క్రీడా ప్రాంగణంతోపాటుగా మంచి ఉద్యానవనాన్ని తీర్చిదిద్ది ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంలోనూ జి.వి.కె సంస్థల అడ్వైజర్ పి.ఆదిశేషారెడ్డి చేసిన విశేషకృషి అభినందనీయం.

విద్యాలయ కార్యాలయంలో జి.వి.కె.రెడ్డి తాత నానమ్మలతో పాటు చిన్నాన్నలు పెదనాన్నల ఫోటోలనే కాక తన తల్లిదండ్రుల ఫోటోలను తన సోదరుల ఫోటో లతో పాటు తన కుటుంబసభ్యులందరి చిత్రపటాలను అందంగా అలంకరించి రేపటితరాల వారికి జి.వి.కె. కుటుంబచరిత్రను తెలిపే విధంగా అమర్చడం గమనార్హం.

ఆకాశమే హద్దుగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఓ వైపు విస్తరిస్తూనే మరోవైపు కన్నతల్లి కోసం పుట్టిన గడ్డ కోసం నిత్యం తన గ్రామానికి వస్తూ వారి బాగోగుల కోసం పరితపిస్తున్న జి.వి.కె.రెడ్డి పుణ్యజీవి, ధన్యజీవి.





PDF Compressor Free Version



కదంబం

## మేల్కొల్పు మేల్కొనలేదు

అడిగోపుల వెంకటరత్నమ్
తిరుపతి, 98482 52946.

మేల్కొల్పు మేల్కొనలేదు
మాటిమాటికి నిద్ర
జోలపాట పాడుతూంది
ఆశ మొలకెత్తిందెక్కడ?
కరిమింగిన వెలగపండు కోసం
మావటి వెతుకుతున్నాడు!

అనంతమై
అజేయమై
విరాజితమై
వివేకమై
అజ్ఞానం రాజ్యంచేస్తూంది!

అచేతనమై
అపాకృతియై
అసమర్ధమై
జ్ఞానం బిచ్చమెత్తుతూంది!

భీకరమై
ఘోరమై
బీభత్సమై
విధ్వంసమై
యుద్ధం సాగుతూంది!

పిరికిగా
బేలగా
దీనంగా
నిస్సహాయంగా
శాంతి బతుకు ఈడుస్తూంది!

అరాచకమై
దౌర్జన్యమై
దోపిడీయై
నరమేధమై
హింస విజృంభిస్తూంది!

క్షయమై
అస్పృశ్యమై
అవాంఛితమై
ఒంటరై
అహింస నిద్రిస్తూంది

శోభితమై
సంస్కారమై
ఆజ్ఞయి
శాసనమై
అన్యాయం అలరారుతూంది!

అసత్యమై
అవివేకమై
క్షోభితమై
దుర్నీతై
న్యాయం దాగుతూ వుంది

మేల్కొల్పు మేల్కొనలేదు
మాటిమాటికి నిద్ర
జోలపాట పాడుతూంది!

## అన్నమాచార్య సంకీర్తనాలాపన పోటీలు

కావలి పట్టణంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్య సంస్థ అన్నమాచార్య జయంతి సందర్భంగా ఈ నెల 25న క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో రాష్ట్రస్థాయి అన్నమాచార్య సంకీర్తనాలాపన పోటీలు నిర్వహిస్తుంది. 7 నుండి 15 సంవత్సరాలలోపు బాలలు జూనియర్ విభాగంగాను, 16 నుండి 40 సంవత్సరాలలోపు సీనియర్ విభాగం గాను పరిగణిస్తారు. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి రూ.5000/-, రెండవ బహుమతి రూ.3,000/-, మూడవ బహుమతి రూ.2,000/-, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి రూ.3,000/-, రెండవ బహుమతి రూ.2,000/-, మూడవ బహుమతి రూ.1,000/-లతో పాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో విజేతలను సత్కరిస్తారు. పాల్గొన్న ప్రతి గాయని, గాయకులకు ప్రశంసాపత్రాన్ని అందిస్తారు.

# వివేకా మీద అలిగిన నెల్లూరు దేవుళ్లు

శ్రీను గల్పిక

అది ఐఆర్ 20-420 మున్సిపల్ కార్పొరేషన్ ముదురుదోమలకు ప్రసిద్ధి గాంచిన సింహపురి మహానగరం. ఛార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాం మీద అప్పుడే ఆగింది. ఫస్ట్‌క్లాస్ ఏ.సి. బోగి వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గుమికూడారు. వారంతా స్టైల్ ఆఫ్ సింహపురి, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి (63+)కు స్వాగతం పలకడానికి వచ్చారు. కాని ఏ.సి బోగిలో ఆయన దిగలేదు. బెర్త్ మీదే పడుకుని నిద్రపోతున్నాడేమోననుకుని చాట్ల నరసింహారావు, నన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డిలు బోగిలోకి ఎక్కి సీటుసీటు వెదకసాగారు. భానుశ్రీ, పిండి సురేష్, మేకల నరేంద్ర, చక్రవర్తిలు... బాస్ ఎక్కడున్నార్ బాస్... అని అరుస్తూ ప్రతి బోగీని వెదుకుతూ... చివర్లో వున్న జనరల్ బోగీ వద్దకు వెళ్లారు. అప్పుడే జనరల్ బోగిలో నుండి వివేకా దిగాడు. భానుశ్రీ ఆశ్చర్యపోతూ... అదేంటి సార్, మీరు ఫస్ట్‌క్లాస్ ఏ.సి బోగిలో దిగుతారనుకుంటే కాలు పెట్టడానికి సందులేని ఈ జనరల్ బోగిలో నుండి దిగారని అడిగింది. అందుకు వివేకా.... ఏ.సి. బోగిలో ఏముంటుంది. ఈ జనరల్ బోగి జర్నీలోనే వుంది మజా! ఏ.సి బోగిలో ఎవరి పాటికి వాళ్లు గురకలు పెట్టి నిద్రపోతుంటారు. నాకా అర్ధరాత్రి ఒంటిగంట దాటితేగాని నిద్రరాదు. ఏ.సి బోగిలో నాతో మాట్లాడే దిక్కు కూడా వుండదు. అదే జనరల్ బోగిలో అయితే... ఎవరూ నిద్రపోరూ... అందరితో హాయిగా మాట్లాడుకుంటుండొచ్చు. మధ్యమధ్యలో ధమ్ము లాగిస్తుండొచ్చు. అందుకే ఫస్ట్‌క్లాస్ ఏసి టిక్కెట్ వున్నా టీసీని బ్రతిమలాడుకుని జనరల్ బోగి ఎక్కానన్నాడు. దానికి భానుశ్రీ మనసులో... ఎవరి ఆనందం వాళ్లది... నీ టేస్ట్ తగలెయ్యా అని అనుకుంది. తర్వాత వివేకా బయటకొచ్చి కారెక్కాడు. సార్, ఇంటికి పొమ్మంటారా అని డ్రైవర్ అడిగాడు. లేదు... ముందు రంగనాయకుల స్వామి గుడి వద్దకు పద అని చెప్పాడు. నేరుగా రంగనాయకుల స్వామిగుడి వద్దకు వెళ్లారు. వివేకా కారు దిగి రంగనాయకుల స్వామి గర్భగుడిలోకి వెళ్లాడు. వివేకాను చూడగానే ఎప్పుడూ పడమర వైపు ముఖం పెట్టి పడుకుని వుండే రంగనాథస్వామి తూర్పు వైపుకు తిరిగాడు. ఆ సీన్ చూసి వివేకా గతుక్కుమన్నాడు. ఏం స్వామి నా మీద అలకబూనారా... నేను ఏం తప్పు చేసానుస్వామి అని వివేకా అడిగాడు. స్వామి ఇటు వైపు చూడకుండానే.. వైకుంఠద్వార దర్శనం రోజు నీ దర్శనం కోసం నేనెంతసేపు ఎదురుచూసాను.. కాని నువ్వు జంప్... పోనీ నా తిరునాళ్లకు వచ్చావా అంటే ఎగ్గొట్టి వెళ్లావు. అందుకే నువ్వంటే కోపం... నీతో పలకను పో అని స్వామి కసురుకున్నాడు. అప్పుడు వివేకా... నేను ఏ పరిస్థితుల్లో రాలేకపోయానో నీకు తెలియదా స్వామి అని అన్నాడు. నువ్వే పరిస్థితుల్లో వుంటే నాకేం... నిజమైన భక్తులు ఏ పరిస్థితుల్లో వున్నా వస్తారు. భక్త కన్నప్ప, పాండు రంగడు, భక్త సిరియాళ్ వంటి సినిమాలు చూడలేదా... నేను నీతో మాట్లాడను పో అని అన్నాడు. వివేకా బాధతో వెనుదిరిగాడు. నేరుగా ఇరుకళలమ్మ గుడి వద్దకు వచ్చాడు. వివేకాను చూడగానే ఇరుకళలమ్మ తల పక్కకు తిప్పుకుంది. వివేకా బాధతో... ఎందుకమ్మా నా మీద మీకు కోపం అని అడిగాడు. ప్రతి సంవత్సరం ఉగాది ఉత్సవాలప్పుడు వచ్చేవాడివి. ప్రతి ఆదివారం కనిపించే వాడివి. నీకు ఎంత పొగరు కాకపోతే ఆరునెలల నుండి కనిపించకుండా పోతావ్... నీ ముఖం నాకు చూపించకు అని కసురుకుంది. అయితే కళ్లకు నల్లద్దాలు పెట్టుకుని కనిపిస్తానమ్మా అని వివేకా అడిగాడు. నీ అతితెలివి తేటలు నా వద్ద చూపించకు అని అమ్మవారు కసురుకుంది. వివేకా అక్కడ నుండి రాజరాజేశ్వరి గుడి వద్దకు వెళ్లాడు. వివేకా గర్భగుడివద్దకు రాగానే... రాజేశ్వరమ్మ అమ్మవారు టక్కున తన గర్భగుడి తలుపులు మూసేసింది. వివేకాకు మతిపోయినంత పనైంది. ఏమ్మా నీ బిడ్డ మీద కోపమా... నేను ఏం పాపం చేసానమ్మా... నాకీశిక్ష. మిమ్మల్ని దర్శించుకునే భాగ్యం లేదా అని దీనంగా అడిగాడు. ఇప్పుడొచ్చి టన్నుల కొద్దీ భక్తిని ఒలకబోస్తున్నావు. నవరాత్రులప్పుడు నా నెంబర్ వన్ భక్తుడు రాలేదని ఎంతగా నీ కోసం ఎదురుచూసానో తెలుసా... ఆరు నెలలు కనిపించకుండా పోయి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని వచ్చావ్... పోపో... అంటూ రాజేశ్వరమ్మ కూడా కసిరింది. వివేకా మనసు బాధతో మెలికలు తిరగసాగింది. ఏం చేయాలో పాలుపోక సంతపేట చర్చి వద్దకు వచ్చాడు. లోపలకు వెళ్లాడు. ఆయన్ను చూడగానే చర్చి తలుపులు వాటంతటవే మూసుకున్నాయి. వివేకా ఆశ్చర్యంతో ప్రభువా, నువ్వు పాపులను కూడా క్షమిస్తావే... ఏ పాపం చేయని నాపై ఎందుకు వివక్ష చూపుతున్నావని అడిగాడు. దానికి అదృశ్యవాణి... ప్రతి గుడ్‌ఫ్రైడేకి వచ్చి శిలువను మోసే వాడివి... ఈసారి ఎగ్గొట్టావు. అందుకే నీకీ శిక్ష... అని పలికింది. ఆయన అక్కడ నుండి కదిలి మూలాపేట శివాలయానికి చేరుకున్నాడు. వివేకాను చూడగానే శివుడు కోపంతో... మూర్ఖుడా... కార్తీకమాసం, శివరాత్రి బ్రహ్మోత్సవాలు... ఈ రెండింటిని ఎగ్గొట్టి ఎక్కడెక్కడో తిరిగావు. ప్రతిఏటా వస్తున్న సాంప్రదాయాన్ని మరిచావు. నేను నీతో మాట్లాడనుపో అని అరిచాడు. వివేకా బాధతో అక్కడనుండి బయట కొచ్చాడు. ఇక బ్యాలెన్స్ వేణుగోపాలస్వామి... ఆయన చేత కూడా తిట్టించుకుంటే ఓ పనైపోతుందనుకుని పక్కనేవున్న వేణుగోపాలస్వామి గుడి వద్దకు వచ్చాడు. ఈయనేమంటాడోనని వివేకా జంకుతుండగా... వివేకాను చూడగానే ఆనందంతో వేణుగోపాలస్వామి పరుగెత్తుకుంటూ వచ్చి వాటేసుకున్నాడు. నిన్ను చూసి ఎన్నిరోజులైంది నాయనా... ఇన్ని రోజులెక్కడున్నావ్. ఏమైపోయావు... నీ ఆరోగ్యం ఎలావుంది అని ప్రేమతో యోగక్షేమాలు అడిగాడు. కృష్ణుడు చూపిన అభిమానం, ఆప్యాయత, అనురాగానికి వివేకా కళ్లల్లో నీళ్లు సునామీలయ్యాయి. అప్పుడు వివేకా... స్వామి, నేను ఉదయం నుండి అందరి దేవుళ్ల వద్దకు వెళ్లాను. అందరూ కోపంగా వున్నారు. మీరొక్కరే నా మీద ప్రేమ చూపిస్తున్నారు, మీరెంత మంచివారు స్వామి అని అన్నాడు. ఆ మాటకు వేణుగోపాలుడు... ఎంతైనా ఇద్దరం ఒకే టైపు టాలెంట్ వున్నోళ్లం... ఒకే టేస్ట్‌లు కలిగిన వాళ్లం. నీ బాధను నేను, నా బాధను నువ్వు కాకుంటే ఇంకెవరు అర్థం చేసుకుంటారు నాయనా అని చెప్పాడు. ఆ మాటకు వివేకా... మీరైనా నన్ను అర్థం చేసుకున్నారు స్వామి.. అదే చాలు అని అన్నాడు.

## దాతల చేయూత వల్లే నాటకరంగం బతికుంది

**- ప్రముఖ టీవీ నటుడు శ్రీహరి**



నటుడు శ్రీహరిని సత్కరిస్తున్న అతిథులు

దాతల చేయూతవల్లే నాటకరంగం బతికుందని ప్రముఖ రంగస్థల టీవీ నటులు, నంది అవార్డు గ్రహీత జి.శ్రీహరి అన్నారు. నెల్లూరు నగరంలో ఇటీవల టౌన్‌హాలు ఓపన్ ఆడిటోరియంలో సింహపురి ఆర్ట్ మూమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆహ్వాన సాంఘిక నాటిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 14వ తేదీ మంగళవారం జరిగిన కార్యక్రమంలో శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తన 25ఏళ్ళ నటనా ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు. నటుడికి క్రమశిక్షణ ముఖ్యమన్నారు. నాటకరంగం పట్ల ప్రజల్లో ఆదరణ తగ్గిపోయిందని, నాటక పోటీలను నిర్వహించడం చాలా కష్టతరమైన విషయమన్నారు. దాతలు ఉన్నందువల్లే కళారంగం ఇంకా బతికుందన్నారు. తాను చలనచిత్రాల్లో, టీవీ సీరియళ్లలో నటించి మూడుసార్లు నంది అవార్డులను, సినీగోయర్స్ అవార్డులను సాధించినట్లు తెలిపారు. తాను నెల్లూరీయుడినేనన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి వుండాలని, అప్పుడే కళాకారుడు నిలదొక్కుకుంటారన్నారు. అనంతరం శ్రీహరిని సంస్థ సభ్యులు శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యస్ఆర్‌కె స్కూల్ అధినేత, గురుబ్రహ్మ పి.కృష్ణమూర్తి వ్యవహరించారు.


## నేత్రపర్వంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

నెల్లూరు నగరం మెక్లిన్స్ రోడ్డులో వున్న గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 320వ ఆరాధన మహోత్సవం సోమవారం నేత్రపర్వంగా సాగింది. వేద పండితులు, అర్చకబృందాల ఆధ్వర్యంలో సుప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల మూలవర్లకు విశేష అభిషేకాలు, చందనాలంకారము నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవచనం, బ్రహ్మకలశ సకలదేవతల ఆహ్వానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. నూతనంగా తీసుకువచ్చిన వీరబ్రహ్మేంద్రుడు, గోవింద మాంబ ఉత్సవ మూర్తుల విగ్రహాలకు కలశాల్లోని జలాలతో అభిషేకాలు గావించారు. మూర్తిహోమం సహస్ర నామార్చన తదితర కార్యక్రమాలు చేసి తీర్థ ప్రసాదాలను పంపిణీచేసారు. నెల్లూరు పట్టణ విశ్వబ్రాహ్మణ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

## హాకీ కోర్టులో... క్రికెట్ ఆట

హాకీ కోర్టులో ఆడుకోనీకుండా కొంతమంది అడ్డుకుంటున్నారని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో శిక్షణ పొందే హాకీ క్రీడాకారులు ఆవేదన చెందుతున్నారు. నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో హాకీశిక్షణ చెయ్యనివ్వకుండా కొందరు బయటవ్యక్తులు అడ్డుకుంటున్నారని అక్కడ శిక్షణపొందే పలువురు క్రీడాకారులు వాపోతున్నారు. హాకీ కోర్టులో క్రికెట్ ఆడుతూ క్రీడాసాధనకు ఆటంకం కలిగిస్తున్నారని హాకీ శిక్షకుడు సురేష్, సీనియర్ హాకీ క్రీడాకారులు కొండయ్య, భానుప్రకాష్, పెంచలయ్య, మహేష్, రాజేష్, చంద్రశేఖర్, బెన్‌హర్, వంశీలు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుంటామన్నారు.


## మేషం



అశ్విని, భరణి, కృతిక 1 పాదము

స్థిరాస్తుల లావాదేవీలు సాగించే అవకాశమున్నది. శుభకార్యాలలో పాల్గొనడం, బంధుమిత్రులను కలుసుకొనడం జరుగుతుంది. మొగమాటాలకై హామీలు ఇవ్వకండి. వర్కర్లతో యజమానులకు సమస్యలు రావచ్చును. క్రొత్త పెట్టుబడులు, వ్యాపార విస్తరణ ప్ర... త్నాలలో ఇబ్బందులుంటాయి. వృత్తి, పారిశ్రామిక వర్గాలకు పరపతి ఆదాయము పెరుగుతుంది.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర1, 2పాదాలు

దైవకార్యాలు సమావేశాలలో పాల్గొంటారు. అనుకున్న పనులు వాయిదా పడటం, బాకీలు చెల్లింపులలో ఆలస్యం ఉంటుంది. వస్తు వాహన గృహ రిపేర్లు, కొందరిపై అసూయను ప్రదర్శించడం ఉంటుంది. అధికంగా ఖర్చులు పెరుగుతాయి. వృత్తిపరంగా, వ్యాపార పరంగా ఆటంకాలు ఇబ్బందులు ఎదురుకాగలవు. శ్రమ ఎక్కువ, రాబడి, ఫలితం తక్కువ. స్థానమార్పులుంటాయి.


## మిథునం



మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

పనులన్నీ అనుకూలంగా జరుగుతున్నా టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. స్త్రీలకు విలువైన వస్తువులు సమకూరగలవు. ఆర్థిక లావాదేవీలు, క్రొత్త వ్యాపారాలు, సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభ, దైవ కార్యాలలో పాల్గొంటారు. జనరల్ వ్యాపారులు, బంగారు లోహ వ్యాపారులు, చిన్నచిన్న వ్యాపార వర్గాలకు ఆదాయం బాగుంటుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలదు.


## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

మీదికాని విషయంలో జోక్యం చేసికొనకండి. బంధువులను, ఆత్మీయులను దగ్గరకు తీస్తారు. అవసరమైన విధంగా సహాయపడతారు. ఉద్యోగ ప్రయత్నాలలో పురోగతి, ప్రభుత్వ అనుమతులు, బ్యాంక్ ఋణాలు మంజూరు కావడం జరుగుతుంది. వృత్తి జీవనంలో ఆదాయం అభివృద్ధి ఉంటుంది. క్రొత్త పెట్టుబడులకు, భాగస్వామి వ్యాపారులకు పరిస్థితులు అనుకూలిస్తాయి.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

కొంత ఋణాలు చెల్లిస్తారు. స్వల్పంగా అదనపు ఖర్చులున్నా ఇబ్బంది పెట్టవు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఆదాయం ఉంటుంది. చేపట్టిన పనులు కొద్ది మార్పులతో విజయవంతంగా జరుపుతారు. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత, జీవితానికి సంబంధించిన స్థిర నిర్ణయాలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పరంగా పనులు, అనుమతులు లభిస్తాయి.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వృత్తి వ్యాపారాలలో ఆదాయం తగ్గుతుంది. షేర్ మార్కెట్ స్వల్ప నష్టాలలో సాగుతుంది. ఉద్యోగులు పబ్లిక్‌తోను అధికారులతోను జాగ్రత్తగా మెలగండి. క్రొత్త పెట్టుబడులు, వ్యాపార విస్తరణ ప్రయత్నాలందు పునరాలోచన అవసరం. శుభకార్యాలలో పాల్గొన్నందున ఖర్చులు, ప్రయాణఖర్చులు పెరుగుతాయి. వ్యాపారాలందు అవకాశాలు చేజారిపోవచ్చును.

## రాశి - మీ వాసి



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

తేది. 24.5.2013 నుండి
తేది. 30.5.2013 వరకు

ఈవారం మేషంలో రవి కుజ బుధ గురు శుక్రులు. 27తేది నుండి మిథునంలో కుజుడు మరియు 29వ తేది నుండి మిథునంలో శుక్రుడు, తులలో శనిరాహువులు, వృశ్చిక ధనుర్మకర రాశులలో కుజుడు సంచరిస్తారు.

### పంచాంగము :

తేది 27 సోమవారము వరకు వృషభరాశిలో పంచగ్రహ కూటమి జరుగుచున్నది. తేది 23 గురువారము నృసింహ జయంతి. తేది 28 మంగళవారము కర్తరి సమాప్తము.

ముహూర్తములు : తేది 29 బుధవారము ఉదయం గంట 9.0 నుండి 11.0లోగా కర్కాటక లగ్నము వివాహ వ్యాపార గృహారంభ ఉపనయనములు. తేది 30 గురువారము ఉ॥ 8.51 నుండి 10.58లోగా కర్కాటక లగ్నంలో వ్యాపార వివాహ గృహారంభ అన్నప్రాశనాదులు. తేది 30 గురువారము రా॥ 7.36 నుండి 9.42లోగా ధనుర్లగ్నమున గృహప్రవేశ వివాహములు.

### వైశాఖమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 24 | శుక్ర | చతుర్దశి | ప॥గం.12.27వ |
| తేది. 25 | శని | పూర్ణిమ | ఉ॥ గం.10.18వ॥ |

### వైశాఖమాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 26 | ఆది | పాడ్యమి | ఉ॥ గం.8.00వ॥ |
| | ఏడప | విదియ | రా॥ గం.5.30వ॥ |
| తేది. 27 | సోమ | తదియ | రా॥ గం.3.04వ॥ |
| తేది. 28 | మంగళ | చతుర్థి | రా॥ గం. 12.40వ॥ |
| తేది. 29 | బుధ | పంచమి | రా॥గం.10.22వ॥ |
| తేది. 30 | గురు | షష్ఠి | రా॥గం. 8.17వ॥ |


## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కుటుంబసభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. యజమానులకు పనివారితో సమస్యలు రాగలవు. ప్రభుత్వ కార్యాలయాలలో పనులను నెమ్మదిగా నెరవేర్చుకొంటారు. వ్యాపారాలలో కొత్త పథకాలు అమలు చేయడం, వృత్తి వ్యాపారాలలో మంచి అభివృద్ధి ఆదాయం ఉంటుంది. చేపట్టిన పనులకు చిన్న ఆటంకాలు కలిగినా అధిగమించి సాగుతారు.


## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

స్థిరాస్తుల క్రయ విక్రయాలలో తొందరపాటు వద్దు. ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలు లభించి, నిర్ణయం తీసికొనలేని పరిస్థితులుంటాయి. షేర్లు పెట్టుబడులందు నష్టాలుండవచ్చును. శుభకార్య ప్రయత్నాలు వెనుకబడగలవు. ఈ వారం డబ్బు ఖర్చు అధికంగా ఉంటుంది. ఉద్యోగులకు, వ్యాపారులకు అధికారుల వల్ల ఇబ్బందులు వత్తిడి పెరుగుతుంది.


## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

నిలబడిపోయిన కొన్ని పనులు మరలా ముందుకు సాగుతాయి. తండ్రి వర్గ బంధువులొకరికి అనారోగ్య బాధలుంటాయి. ట్రాన్స్‌పోర్ట్, మార్కెటింగ్ రంగాలలో అభివృద్ధి ఉంటుంది. షేర్లు పెట్టుబడులందు లాభాలుంటాయి. వృత్తి జీవనంలో మంచి అవకాశాలు, వ్యాపార వర్గాలకు పెట్టుబడి, వ్యాపార విస్తరణ అవకాశాలు దొరుకుతాయి. ఆదాయం బాగుంటుంది.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు లభించగలవు. కుటుంబఖర్చులు పెరుగుతాయి. బంధువర్గ అనారోగ్య వార్తలు ఆందోళన కలిగించగలవు. ఉద్యోగులకు అధికారుల సహకారంతో పాటు పనిభారం పెరుగుతుంది. బాకీలు వసూలు కొంతవరకు జరగడం, కోర్టు వ్యవహారాలు, ఆస్తి లావాదేవీలు పరిష్కారం దిశగా సాగడం జరుగుతుంది.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

శుభకార్యాలలో, దైవకార్యాలలో పాల్గొంటారు. ప్రయాణాలుంటాయి. వర్కర్లను, తక్కువ స్థాయి ఉద్యోగులను గమనించుకొని విధి నిర్వహణ జరపండి. వారితో సమస్యలు రావచ్చును. ఆకస్మిక చెల్లింపులు, అనుకోని ఖర్చులవల్ల ఇబ్బందిపడినా ఆదాయ లోపం లేకుండా వృత్తి వ్యాపారాలు బాగుగా సాగుతాయి. మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్ట్, చిన్నవ్యాపారస్తులకు అభివృద్ధి వుంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

షేర్లు, పెట్టుబడుల మీద ఆదాయముంటుంది. వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. ఉద్యోగ ప్రయత్నాలు ఉపాధి కల్పనలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగులకు మంచి సమర్థత, అధికారుల సహకారముండినా, సహచరులతో జాగ్రత్త అవసరం. వృత్తి వ్యాపారాలలో మంచి అవకాశాలు, ఆదాయముంటుంది.

## ఏం చేశారు...

(2వ పేజీ తరువాయి)

వారి బ్యాడ్‌లక్... ఆయన హయాంలో రాపూరులో ఆశించినంత అభివృద్ధి జరగలేదు. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఆయన రాపూరు ఎమ్మెల్యేగా వున్న సగం కాలం కాంగ్రెస్ ప్రతిపక్షంలో వుండింది. ఇక 2007లో మంత్రి పదవి వచ్చినా ఆ కాలంలో రాపూరుకు తగినన్ని నిధులు తేలేకపోయాడు. 2009ఎన్నికలలో ఆత్మకూరు ఎమ్మెల్యే కాగానే మొదట మున్సిపల్ మంత్రయ్యాడు. కిరణ్ కేబినెట్‌లో ఆర్థిక శాఖ వరించడంతో ఆత్మకూరు స్వరూపాన్నే మార్చేసాడు. ఈ నియోజకవర్గంలో కనీ విని ఎరుగని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడు. ఆర్థికమంత్రిగా తనకున్న అధికారం ఉపయోగించి ఆత్మకూరులో దాదాపు 1500కోట్లతో అభివృద్ధిపనులు చేయిస్తున్నాడు. నెల్లూరు నగరం, రూరల్‌లో కూడా ఈసారి అభివృద్ధి బాగానే జరిగింది. ఆత్మకూరు తర్వాత ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిధులు ఎక్కువ మంజూరు చేసింది ఈ రెండు నియోజకవర్గాలకే! ఆనం వివేకా – ముంగమూరుల మధ్య సమన్వయం కుదరడం, పరస్పరం సహకరించుకోవడం వల్ల కూడా అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగాయి. ఎమ్మెల్యేగా గత రెండు పర్యాయాలలో చేయలేని పనులను కూడా వివేకా ఈ పర్యాయంలో చేసిచూపించాడు. సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి కూడా అభివృద్ధిలో ఫర్వాలేదనిపించాడు. సీఎంతో వున్న సాన్నిహిత్యంవల్ల సాగు నీటి, తాగునీటి పనులను పెద్దఎత్తున చేసారు. కృష్ణపట్నం పారిశ్రామికవాడ అభివృద్ధికి కృషి చేసారు.

ఇక ప్రతిపక్షంలో వుండడం వల్ల గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు అంతంత మాత్రంగానే అభివృద్ధి పనులు చేయగలిగారు. రొటీన్ నిధులు తప్పితే ప్రత్యేకంగా నిధులు తేలేకపోయారు. తెలుగుదేశం ఎమ్మెల్యే అయినా కూడా కావలి అభివృద్ధికి బీద మస్తాన్‌రావు కొంత శ్రద్ధపెట్టి పని చేసారు. వైకాపా ఎమ్మెల్యేలుగా వున్న ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాలదైతే దయనీయ పరిస్థితి. వైకాపా మీద వున్న కక్షకొద్దీ ఈ రెండు నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు ప్రభుత్వపరంగా ప్రత్యేకంగా నిధులేమీ విడుదల కాలేదు. ఈ నాలుగేళ్లలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏదీ లేదు. నెల్లూరు ఎంపీగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి కూడా ఈ నాలుగేళ్లలో నెల్లూరుకు చేసింది శూన్యమేనని చెప్పుకోవచ్చు. మొత్తంమీద అధికారపార్టీ ఎమ్మెల్యేలు ఈ నాలుగేళ్లలో నిధులు పిండుకుని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎండబెట్టారు.

## తీరప్రాంత భద్రతపై ప్రత్యేకదృష్టి

### జిల్లా ఎస్పీ రమణకుమార్

దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని తొమ్మిది తీరప్రాంత జిల్లాల్లో తీరప్రాంత భద్రతపై ప్రత్యేకదృష్టి పెట్టి గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు నెల్లూరుజిల్లా ఎస్పీ బివి రమణకుమార్ పేర్కొన్నారు. 18వ తేదీ నెల్లూరు ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీసు అండ్ హోంగార్డ్స్ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తీరప్రాంత భద్రతలో మత్స్యకారులను భాగస్వాములుగా చేరుస్తామన్నారు. ఇందుకుగాను ఆయా జిల్లాల్లోని మత్స్యకార కుటుంబాల నుంచి, ఔత్సాహికులు, అర్హులైన యువతను భాగస్తులుగా చేరుస్తూ హోంగార్డ్‌లుగా ఎంపిక చేశామన్నారు. జిల్లాలో 20మందిని తీరప్రాంతం నుంచి హోంగార్డులను నియమించినట్లు తెలిపారు. హోంగార్డులతో బాటు సివిల్, ఏఆర్ పోలీసులను నియమిస్తామన్నారు. 94 తీరప్రాంత మత్స్యకార గ్రామాల్లో మొదటి విడతగా 15గ్రామాల్లో సద్భావన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ సమావేశంలో ఏఆర్ఏఎస్పీ ఐఆర్ఎస్ మూర్తి డిఎస్పీలు, వెంకటనాథ్‌రెడ్డి బాలవెంకటేశ్వరరావు, హోంగార్డ్ డిఎస్పీ సూరిబాబు, ఏఆర్ డిఎస్పీ శివారెడ్డి, ఎస్బీసిఐ జయరామసుబ్బారెడ్డి, సిఐలు, ఎస్సైలు, తీరప్రాంత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## పెళ్లి సంబంధాలు



### వధువు కావలెను

1. 1977 జూన్ నెల 18వ తేది జననం. ఎత్తు 5'6". చదువు.బి.టెక్.(మెటలర్జి) హైదరాబాద్.యం.టెక్(యు.యస్.ఎ). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్-హైదరాబాదు. జీతం నెలకు రు50,000/- ఆస్తివాటా 10 కోట్లు. మధ్య తరగతి రెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం సూళ్లూరు పేట మండలం
2. 1984 మే నెల 22వ తేది జననం. ప్రకాశం జిల్లా ఎత్తు 5'10". చదువు.బి.టెక్(అన్నాయూనివర్శిటి)యం.యస్(శాండిగో) ఉద్యోగం ఆపిల్ సర్వీస్ టెక్నీషియన్ ఆపరేషనల్ డైరెక్టర్,(కంప్యూటర్స్) ఉద్యోగం అమెరికా.జీతం నెలకు 6,000 డాలర్లు. ఆస్తివిలువ 12 కోట్లు, తండ్రి ఉద్యోగం వి.ఏ.ఓ. ప్రకాశం జిల్లా ఉన్నతమైన రెడ్డి కుటుంబం.
3. 1984 నవంబరు 24 జననం. కర్నూలు. ఎత్తు 5'11'. చదువు బి.యస్(అమెరికా). వృత్తి వ్యాపారం. ఆస్తి విలువ 50కోట్లు. ఉన్నతమైన రెడ్డి కుటుంబం. తండ్రి డాక్టరు. స్వస్థలం కర్నూలు. ప్రస్తుత నివాసం హైదరాబాదు.
4. 1987 జూన్ 12 జననం. బుచ్చిరెడ్డిపాలెం(నెల్లూరు జిల్లా). ఎత్తు 5'8". చదువు బి.ఇ, ఐ.బి.యం9బ్రిటన్). ఆస్తి విలువ 7కోట్లు. వృత్తి కాంట్రాక్టులు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ప్రస్తుతనివాసం హైదరాబాదు.
5. 1981 జనవరి 1వ తేది జననం. ఎత్తు 5'11".చదువు బి.టెక్(కంప్యూటర్స్)యం.యస్(టెక్సాస్)ఉద్యోగం, సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్(అమెరికా) జీతం. నెలకు 6,500 డాలర్లు ఆస్తివాటా 5కోట్లు. రెడ్డి కుటుంబం స్వస్థలం నెల్లూరు టౌన్.

### వరుడు కావలెను

6. 1978 డిసెంబరు 10 జననం. ఎత్తు 5'4 1/2". చదువు బి.యస్.సి, యంఏ(ఇంగ్లీషు). యం.ఏ(హోనర్సు). హైదరాబాద్. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్తి విలువ 1 1/2కోటి. స్వస్థలం నెల్లూరు జిల్లా.
7. 1986 మే జననం. ఎత్తు 5'6". చదువు యం.బి.బి.యస్(పి.జి), యం.డి(డెర్మటాలజి) హైదరాబాద్. ఆస్తి విలువ 3కోట్లు. స్వస్థలం తిరుపతి. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం.
8. 1983 అక్టోబరు 10 జననం. ఎత్తు 5'4". చదువు బి.ఫార్మసి (హైదరాబాద్)యం.యస్(అమెరికా) ఉద్యోగం,ఫార్మా కంపెని (అమెరికా) హెచ్.1 బి.వీసా తండ్రి ప్రభుత్వ ఉద్యోగి ఉన్నతమైన రెడ్డి కుటుంబం. ఆస్తి విలువ 1 కోటి పశ్చిమగోదావరి.
9. 1988 మార్చి నెల 28 తేది జననం.హైదరాబాద్ ఎత్తు 5'7". చదువు యం.బి.యస్.ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్తివాటా 1 కోటి.స్వస్థలం నెల్లూరు జిల్లా.
10. 1986 జనవరి 21వ తేది జననం. నెల్లూరు ఎత్తు 5'4" .చదువు బి.టెక్. ఉద్యోగం అసిస్టెంట్ ప్రొఫెసర్ (నారాయణ),రెడ్డి వ్యవసాయ కుటుంబం. ఆస్తివాటా 10 లక్షలు, ప్రస్తుతనివాసం నెల్లూరు.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413. పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.

98480 34522
94406 39460.

పోస్టుబాక్సు నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2. మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

# కల్యాణ వైభవం...!



బిట్రగుంట వాస్తవ్యులు ఎల్.సురేష్‌బాబు - రాజేశ్వరిల కుమార్తె ప్రియదర్శిని - నిర్మల్‌చక్రవర్తిల కల్యాణం ఈ నెల 20వ తేదీ నెల్లూరులో వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.

# జైలులో జగన్ @ 365

(మొదటిపేజీ తరువాయి)

జైలుపాలు చేసి కాంగ్రెస్ అధిష్ఠానం సాధించిందేమైనా వుందా...? ఇది సర్వత్రా వినిపిస్తున్న ప్రశ్న. మేధావులను సైతం వేధిస్తున్న ప్రశ్న. వున్న కొద్దిపాటి ఇమేజ్‌ని సైతం డామేజ్ చేసుకోవడం మినహా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి ఒరిగిందేమీ లేదు. మరి "జగన్" అరెస్టు వల్ల ఆయనకు కలిగిన నష్టమేమైనా వుందా... అంటే అదీ లేదు. జగన్ ఎన్ని రోజులు జైలులో వుంటే ఆయన స్థాపించిన వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీకి అంతకు రెట్టింపు శాతం ఓట్లు, సీట్లు పెరుగుతాయన్న వాదన బలంగా వినపడుతోంది. ఇప్పుడు ఎక్కడ ఏ నలుగురు కలిసినా చర్చించుకునే విషయం "జగన్". జగన్ విడుదలౌతాడా? బెయిలొస్తుందా? రాకుంటే సీఎం ఎవరు? షర్మిలా... విజయమ్మా...? ఇదే చర్చ ప్రతీచోటా వినపడుతోంది. ఇలాంటి తరుణంలో జగన్‌ని ఇప్పటికే ఏడాది పాటు జైలులో వుంచిన కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ భవిష్యత్తులో ఎలాంటి అడుగులు వేయబోతోందన్నది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే. ఇప్పటివరకూ ఒక్క నేరాన్ని కూడా రుజువు చేయలేకపోగా గడువులతో కాలం గడుపుతూ జగన్ జైలు జీవితాన్ని పొడిగిస్తూ వస్తోంది "ఛీ"బిఐ. కాంగ్రెస్‌పార్టీ ఢిల్లీ పెద్దలు మాత్రం ఓవైపు చట్టాన్ని జగన్‌పై ప్రయోగిస్తూనే మరోవైపు చుట్టరికం కోసం ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. ఓవైసీ వంటి అవకాశవాదుల్ని "జగన్"పై ప్రయోగించి బేరసారాలు సాగించినా ఈ సీమసింహం మాత్రం ఎవ్వరికీ లొంగడం లేదు. "జగన్" తమకు లొంగకపోతే ములాఖత్‌లకు అవకాశం లేకుండా తీహార్ జైలుకు తరలించి, ఎన్నికలలోగా ఏదో ఒక కేసును రుజువు చేసి రెండు సంవత్సరాలకు తగ్గకుండా శిక్ష పడేలా చేసి ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హుడిగా మార్చడానికి కూడా అధిష్ఠానం కుట్ర పన్నుతున్నట్లు వినపడుతోంది.

జగన్ ఎన్ని రోజులు జైలులో వున్నా, చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, రాష్ట్ర కాంగ్రెస్ ఎన్ని పథకాలను ప్రజలకు అందించినా 'జనం' మాత్రం 'జగన్'వైపే వున్నారన్నది అక్షర సత్యం. ఒక్కసారి రాజశేఖరరెడ్డి కుటుంబానికి ముఖ్యమంత్రి పీఠం ఇవ్వాలన్నది జన నిర్ణయం.

తాను జైల్లో వున్నా తన పార్టీని అత్యంత శక్తివంతమైన పార్టీగా తీర్చిదిద్ది ప్రజల మనసుల్లో నుండి వై.యస్. ముద్రను చెరిగిపోనీయకుండా తల్లి విజయమ్మకి, చెల్లి షర్మిలకి, బాబాయ్ సుబ్బారెడ్డికి జైలుగోడల మధ్య నుండే మార్గదర్శకాలను సూచిస్తూ, పార్టీలో అక్కడక్కడ ఏర్పడుతున్న చిన్నచిన్న సమస్యలను వీలయినంత త్వరగా పరిష్కరిస్తూ పార్టీలోకి వచ్చిన వారిని సంతృప్తి పరచడమే కాకుండా కొత్తగా రావాలనుకునే వారిని ఏ విధంగా పార్టీ ఉపయోగించుకోవాలో అదేవిధంగా పార్టీ వారికి ఏ విధంగా ఉపయోగపడాలో ఎప్పటికప్పుడు ఆలోచన చేస్తూ పావులు కదుపుతున్నాడీ యువ రాజకీయవేత్త.

తండ్రి నుండి నేర్చుకున్న రాజకీయ ఎత్తులను, తాత నుండి నేర్చుకున్న ధీరోదాత్త తత్వాన్ని ప్రదర్శిస్తూ తనదైన ముద్రని ప్రజల హృదయాలలో వేసుకుంటున్నాడు "జగన్".

"జగన్" ప్రభంజనానికి వై.యస్.ఆర్. కాంగ్రెస్‌పార్టీ విజయప్రస్థానానికి చెంచల్‌గూడ జైలు గోడలు అసలు అడ్డేకాదు. చెంచల్‌గూడ నుండే అంచెలంచెలుగా అప్రతిహతంగా ఎదుగుతూ వై.యస్. వారసుడిగానే కాక దమ్మున్న నాయకుడిగా నిరూపించుకుంటున్నాడు. జగన్‌ని జైల్లో కలిసిన వారు చెప్తున్న మాటలనుబట్టి తనని తాను మార్చుకుంటూ కొత్త విషయాలను నేర్చుకుంటూ సమర్థవంతమైన వ్యక్తిగా శక్తివంతమైన నాయకుడిగా తయారవుతున్నాడు జగన్. ఈ 365రోజుల జైలు జీవితం ఆయన సుదీర్ఘ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయగలవేతప్ప ఆయనకున్న ఆకర్షణకు బీటలు పడే ప్రసక్తే లేదన్నది వై.యస్. అభిమానుల అభిప్రాయం.

## కాలధర్మం

# మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి



ముత్తుకూరు మాజీ మండలాధ్యక్షుడు, నెల్లూరు మెక్లిన్స్ క్లబ్ శేఖర్‌రెడ్డిగా అందరికీ సుపరిచితుడైన మెట్టా చంద్రశేఖరరెడ్డి ఈ నెల 16వ తేదీన స్వర్గస్థులయ్యారు. ఆయన వయసు 65 సంవత్సరాలు. మరణానికి ముందురోజే ఆయన జన్మదినం కావడం గమనార్హం. తాళ్లపూడి వారి స్వగ్రామం. పూర్వీకుల నుండి కూడా జమీందారీ కుటుంబం. విద్యార్థి దశ నుండే రాజకీయాలలో వున్నారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి నాయకత్వంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసారు. మాజీఎమ్మెల్యే జె.కె.రెడ్డికి ముఖ్య అనుచరుడు. ఆయన ఎమ్మెల్యేగా వున్నప్పుడు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌గాను, పినాకిని గ్రామీణబ్యాంక్ డైరెక్టర్‌గాను పనిచేసారు. తాళ్లపూడి సొసైటీ అధ్యక్షుడిగా, కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్‌గా సేవలందించారు. 2001-2006ల మధ్య ముత్తుకూరు ఎంపీపీగా పనిచేసారు. ముఖ్యమంత్రిగా దివంగత నేత వై.యస్.రాజశేఖరరెడ్డి కృష్ణపట్నం పోర్టుకు శంకుస్థాపన చేసింది మెట్టా ఎంపీపీగా వున్న సమయంలోనే కావడం విశేషం. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.




గురువారం నెల్లూరు ఆటోనగర్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ నెల్లూరు, నెల్లూరు సేవాప్రియ, లయన్ లేడీస్ అర్బలరీ క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఉచితవైద్య మరియు రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మరియు లయన్స్‌క్లబ్ సభ్యులు, వైద్యులు

## పేదవిద్యార్థులకు సరస్వతి నిలయం...

# శ్రీకస్తూరిదేవి విద్యాలయం



పదవతరగతి టాపర్స్‌తో కరస్పాండెంట్ జె.వి.రెడ్డి

పేద, మధ్యతరగతి విద్యార్థినిలు చదువుకునేందుకు శ్రీ కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల సరస్వతీ నిలయం. ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థినుల తల్లిదండ్రులు కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తున్నారు. సుదూరప్రాంతాలైన సుందరయ్యకాలని, డ్రైవర్స్‌కాలని, ఆమంచర్ల నుండి వచ్చి కస్తూరిదేవి పాఠశాలలో చదువుకుంటున్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థినులందరూ పేద బడుగు వర్గాలకు చెందినవారు. 1994లో బెజవాడ గోపాలరెడ్డి సూచనల మేరకు ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు జె.వి.రెడ్డి కస్తూరిదేవి పాఠశాల బాధ్యతలను తీసుకున్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలగా 20మంది ఉపాధ్యాయులతో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో కాలక్రమేణా ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణతో ప్రస్తుతం ప్రధానోపాధ్యాయునితో కలిపి 6మంది ఉపాధ్యాయులు ఉన్నారు. కస్తూరిదేవి బాలికల పాఠశాలకు కరస్పాండెంటుగా వ్యవహరిస్తున్న జె.వి.రెడ్డి విద్యార్థినుల చదువులకు ఎలాంటి ఆటంకాలు కలుగకూడదని భావించి మరో 7మంది ఉపాధ్యాయులను నియమించి వారికి యాజమాన్యం స్వంత నిధులతో జీతాలను చెల్లిస్తూ పేదవిద్యార్థినుల విద్యాభివృద్ధికి తీవ్ర కృషి చేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థినులకు ఉచితంగా యూనిఫారంలు, చెప్పులు, స్కాలర్‌షిప్‌లు, మధ్యాహ్నభోజన వసతి కలుగజేస్తున్నారు. గత 8ఏళ్లుగా ఈ పాఠశాలలో టి.వనజ ప్రధానోపాధ్యాయినిగా ఉంటూ విద్యార్థినులకు గణితంలో బోధిస్తూ వారి విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

## పదవతరగతిలో 73శాతం...

2013 సంవత్సరం మార్చి నెలలో జరిగిన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో శ్రీ కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు 70మందికి గాను 51మంది ఉత్తీర్ణులైనారు. డి.రాజేశ్వరి 8.8 జి.పి.ఎ, యస్.దీపిక 8.5 జి.పి.ఎ, వి.ప్రవీణ 8.2జి.పి.ఎ, కె.శ్రావణి 8.0జిపిఏ సాధించారు. 7పాయింట్లకు పైగా 10మంది, 6పాయింట్లకు పైగా 24మంది, 5పాయింట్లకుపైగా 40మంది విద్యార్థినులు అత్యుత్తమ జిపిఎ సాధించారు. పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులను స్కూలు కరస్పాండెంట్ జె.వి.రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు టి.వనజ అభినందించారు.

# విజయ పాలధర పెరిగింది

విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాల ఉత్పత్తిదారులకు పాలసేకరణ ధరలు మంగళవారం నుండి పెంచుతున్నట్లు డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలిపారు. వెన్న శాతాన్ని బట్టి లీటరు గేదెపాలకు 50పైసల నుంచి ఒక్క రూపాయి వరకు, ఆవు పాలకు 40పైసల నుంచి 80పైసల వరకు పెంచనున్నట్లు తెలిపారు. వెన్న 5శాతం వున్న గేదెపాలకు మంగళవారం నుండి రూ.21.45పైసలు, 10శాతం ఉన్న పాలను రూ.42.90, ఆవు పాలకు కనిష్టంగా రూ.18.34, గరిష్టంగా రూ.20.74 వరకు పెంచనున్నట్లు తెలిపారు. గేదెపాలకు కేజీ వెన్నకు రూ.420లు నుంచి రూ.430 వరకు, ఆవు పాలు కేజీ వెన్నకు రూ.150లు నుంచి రూ.160లకు పెంచినట్లు వివరించారు.

# చుక్కనీరు తరలించినా ఊరుకోం

కండలేరు జలాశయం నుండి చిత్తూరు జిల్లాకు చుక్కనీరు తరలించినా ఊరుకోబోమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రూరల్ నియోజకవర్గ మినీమహానాడులో సోమిరెడ్డి మాట్లాడుతూ కండలేరు నుంచి చిత్తూరు జిల్లాకు అదనంగా 2.3టిఎంసిల నీటిని తరలించేందుకు సిఎం కిరణ్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే శ్రీకాళహస్తి, తిరుమలకు కేపీ కెనాల్ నుంచి 4టిఎంసీల నీరు ఇస్తున్నట్లు తెలిపారు. మళ్ళీ ఇప్పుడు డెడ్‌స్టోరేజీలో ఉన్న కండలేరు నుంచి అదనంగా 2.3టిఎంసీల నీటిని తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. తిరుమలకు తాగునీటి తరలింపునకు తాము అడ్డుపడబోమని, డెడ్‌స్టోరేజీ తరలిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

PDF Compressor Free Version



# గూడూరు డివిజన్ వార్తలు

## గిరిజనులకు భూములు కేటాయించాలి



సబ్ కలెక్టర్ నివాస్‌కు అర్జీలు అందజేస్తున్న గిరిజనులు

గూడూరు డివిజన్‌లోని మనుబోలు, నాయుడుపేట బాలాయపల్లి మండలాలలోని గ్రామాల్లో ఉన్న గిరిజనులకు భూములు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేకు పలు మండలాల నుంచి బాధితులు వచ్చి సబ్‌కలెక్టర్ నివాస్‌కు అర్జీలను వెల్లువలా అందజేశారు. వివిధ గ్రామాల గిరిజనులు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. అనంతరం గిరిజనులు మాట్లాడుతూ గిరిజనులందరికీ అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## పాలనలో కాంగ్రెస్ వైఫల్యం

- మినీ మహానాడులో బీద

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర అన్నారు. గూడూరులోని సి.ఆర్.రెడ్డి కల్యాణమండపంలో 18వతేదీ జరిగిన మినీ మహానాడులో ఆయన మాట్లాడుతూ తొమ్మిది ఏళ్ళ కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొనేందుకు 63ఏళ్ళ వయసులో చంద్రబాబు వస్తున్నా మీ కోసం పాదయాత్ర ద్వారా 208రోజుల్లో 2817కిలోమీటర్లు తిరిగారని తెలిపారు. గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలతో పాటు డీజల్, పెట్రోల్ వంటివి పెంచేసి పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. కరెంటు కోతలతో పెట్టుబడులు పెట్టి కోతకు వచ్చే దశలో పంటలు ఎండిపోతుండడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఏలూరు సాంబశివరావు, బొల్లినేని కోటేశ్వరరావు, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, బయ్యా మోహనరావు, కిరణ్‌కుమార్, బాలిబోయిన రమేష్, ఎస్వీ రమణారెడ్డి, రవీంద్రరెడ్డి, కోటేశ్వరరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నాటకపోటీలు



విజేతలకు బహుమతులందజేస్తున్న పనబాక కృష్ణయ్య

గూడూరు డిఎస్ఆర్ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో సంస్కృతి సమ్మేళనం ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి నాటక పోటీలు 19వతేదీతో ముగిసాయి. ఈ నాటికలు ఆహూతులను ఆకట్టుకుని మంత్రముగ్ధుల్ని చేశాయి. 'ఒక్కమాటే చాలు', 'జయజయజయహే' నాటికలు నేటి సమాజంలో ప్రతి కుటుంబంలో ఎదురవుతున్న అంశాలు సందేశాత్మకంగా వివరిస్తూ ప్రదర్శించారు. గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జ్ పనబాక కృష్ణయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నాటక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృతిక సమ్మేళనం అధ్యక్షుడు సిద్ధారెడ్డి జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి కె.ముని గిరీష్, వై.చలపతిరావు, సుబ్బరామిరెడ్డి, శివయ్య, అశోక్‌కుమార్, నిరంజన్, అనిల్ కుమార్, కృష్ణ, జి.బి.నాయుడు, డాక్టర్ సి.జనార్ధనరెడ్డి, ఎఎంసి ఛైర్మెన్ బాబురెడ్డి, బి.సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషిచేస్తాం

కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా నియమితులైన ఆ పార్టీ మండల అధ్యక్షులు తెలిపారు. గూడూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆదివారం అందరూ సమావేశమైనారు. పదవులు వచ్చేందుకు కృషిచేసిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనబాక కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎఎంసీ ఛైర్మెన్ బాబురెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ కమిటీ అధ్యక్షుడు మనుబోలు హరి ప్రసాద్‌రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు బచ్చల వెంకటకృష్ణారెడ్డి, చిల్లకూరు మండల అధ్యక్షులు పుచ్చకాయల జనార్ధన్‌యాదవ్, వాకాడు మండల అధ్యక్షులు దువ్వూరు సురేంద్రరెడ్డి, చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదనరెడ్డి, కోట మండల అధ్యక్షులు డి.శ్రీనివాసులురెడ్డిని అభినందించారు. ఈ సమావేశంలో 24వ సొసైటీ అధ్యక్షులు ఎల్లా శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లికార్జునరెడ్డి, గోపాల్‌యాదవ్, ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెల్‌క్యాస్ట్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం



రక్తదానం చేస్తున్న నెల్‌క్యాస్ట్ కంపెనీ ఉద్యోగి బాలకృష్ణ

గూడూరు నెల్‌క్యాస్ట్ స్టాఫ్‌వెల్‌ఫేర్ అసోసియేషన్ మరియు రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో 19వ తేదీ నెల్‌క్యాస్ట్ పరిశ్రమ ఆవరణంలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. రక్తదానం పై అపోహలు వీడి రక్తదానం చేసేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. నెల్‌క్యాస్ట్ స్టాఫ్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కోశాధికారులు దువ్వూరు రవీంద్ర నాథ్‌రెడ్డి, ఎ.శివ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామన్నారు. ఈ సందర్భంగా నెల్‌క్యాస్ట్ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ వెస్ట్ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, కార్యదర్శులు సురేంద్రరెడ్డి నెల్‌క్యాస్ట్ జీఎం.ఎన్.ఎస్.రెడ్డి, రోటేరియన్లు డాక్టర్లు అశోక్‌కుమార్, చంద్రమోహన్, ప్రసాదరెడ్డి, క్రిష్ణమూర్తి, శ్రీనివాసులురెడ్డి నెల్‌క్యాస్ట్ పిఆర్‌వో ఎ.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




పూండ్ల చెంచురెడ్డి గారు

సంస్మరణ

మా అభ్యున్నతికి కారకులు, మాకు స్ఫూర్తిప్రదాతలు,
బంధుజనప్రియులు, సమతావాది

పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి తేది.27-05-13 నాటికి
ఇరవైఐదు సంవత్సరాలు నిండుతాయి.
ఆ పుణ్యమూర్తిని సంస్మరించుకొంటూ...

భార్య : పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు :
డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి
పూండ్ల వెంకురెడ్డి

మరియు కుటుంబసభ్యులు

# నిప్పుల కొలిమిలో కాంగ్రెస్

తాను పెట్టిన కోతి వనమెల్లా పెరికినట్లయ్యింది రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి. జగన్‌ను ఇబ్బంది పెట్టడానికి అవినీతి కేసుల తేనెతుట్టెని కదిల్చారు. ఆ తేనెటీగలు లేచాయంటే తన మన అనేది వుండదు. దొరికినవారిని దొరికినట్లు కరిచిపెడతాయి. ఇప్పుడు అవినీతి కేసుల తేనెతుట్టెను కాంగ్రెస్ కలబెట్టింది. సిబిఐ అనే తేనెటీగలు జగన్‌తో పాటు కాంగ్రెస్ మంత్రులను కూడా ఒళ్లు వాచేలా కుదుతున్నాయి.

గ్రామదేవతల గుళ్లలో తమ మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు మేకలు, పొట్టేళ్లు, కోళ్లను బలిస్తుంటారు. అట్లాగే జగన్ మీద కక్షను తీర్చుకోవడానికి కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర మంత్రులను వరుసబెట్టి బలిచ్చే రాజకీయ జాతరకు అంకురార్పణ జరిపింది. ఈ జాతరకు సంబంధించి ఇప్పటికే మోపిదేవి వెంకటరమణ అనే బలహీనమైన మంత్రి పొట్టేలును బలి చేసారు. తాజాగా మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సబితా ఇంద్రా రెడ్డిలు ఈ జాబితాలో చేరారు.

జగన్ అక్రమాస్తుల కేసును విచారిస్తున్న సిబిఐ వీరిద్దరినీ నిందితులుగా పేర్కొంటూ ఛార్జిషీట్లు దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో జగన్‌ను ఇరికించాలంటే ముందుగా మంత్రులను బలిచేయక తప్పదు. ఎందుకంటే జగన్‌ను ఏ కేసుల్లో అయితే సిబిఐ నిందితుడుగా చూపిస్తుందో ఆ కేసులకు సంబంధించిన జీఓలు జారీచేసింది ఈ మంత్రులే! రేపు న్యాయస్థానంలో జగన్‌ను నిందితుడిగా చూపడానికి సాక్ష్యాధారాలు వుండకపోవచ్చు గాని మంత్రులను ముద్దాయిలుగా నిరూపించేందుకు మాత్రం జి.ఓల రూపంలో సాక్ష్యాలున్నాయి. ఎవరు తీసుకున్న గోతిలో వాళ్లు పడడం అంటే ఇదేనేమో! జగన్ మీద అవినీతి కేసులు పెట్టినప్పుడు ఈ మంత్రులంతా కూడా చప్పట్లు కొట్టి ప్రోత్సహించారు. ఆ చప్పట్లే తమకు ఇక్కట్లు తెచ్చిపెడతాయనుకోలేదు.

ఇప్పటివరకు మోపిదేవి, సబిత, ధర్మానల కథ ముగిసింది. ఇక ఇదే పరంపర కొనసాగిస్తే తర్వాత వరుసలో పార్థసారధి, కన్నా లక్ష్మీనారాయణ, పొన్నాల లక్ష్మయ్యలు కూడా వుంటారు. ఇటీవలే మనీలాండరింగ్ భాగోతంలో చిక్కుకున్న శైలజానాథ్‌ను కూడా ఈ జాబితాలో చేర్చక తప్పదేమో!

పదవులుపోయి, కేసులు చుట్టుకున్న బాధతో ధర్మాన, సబితలు వున్నారు. మంత్రులను ఎలా రక్షించుకోవాలో చేతకాక సీఎం కిరణ్ సతమతమవుతున్నారు. పులిమీద పుట్రలాగా తెలంగాణ ఎంపీలు కేశవరావు, మందా జగన్నాథ్, వివేక్, రాజయ్య తదితరులు కాంగ్రెస్‌ను వదిలి టీఆర్ఎస్‌లోకి దూకేందుకు సిద్ధమయ్యారు. సీఎం, డిప్యూటీ సీఎంల గొడవలు వేదికలకెక్కుతున్నాయి.

వై.యస్. లేని కాంగ్రెస్ పరిస్థితి ఇది. దిక్కు దిశానం కూడా లేదు. పార్టీని నడిపే నాయకుడు కూడా లేదు. రాష్ట్రంలో ఆ పార్టీ పూర్తిగా దివాళా తీసినట్లే! కాంగ్రెస్ నాయకులు నిండా మునిగాక చలేముందిలే అనే ధోరణిలో వున్నారు.

## నగర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లుగా రంగయ్య, కొణిదల

నెల్లూరులోని ఇందిరాభవన్‌లో ఈనెల 19న జరిగిన జిల్లా కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో నెల్లూరు నగర నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా యాలమూరి రంగయ్యనాయుడు, కొణిదల సుధీర్‌లను నియమించారు. డీసీసీ ఇన్‌ఛార్జి అధ్యక్షుడు చాట్ల నరసింహరావు వారికి నియామక పత్రాలను అందించారు. తమను అధ్యక్షులుగా నియమించినందుకు పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణకు వీరు కృతజ్ఞతలు తెలిపి, పార్టీని పటిష్టపరచడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

## పదవీ స్వీకారం... పనికి శ్రీకారం



ఈ నెల 23వ తేదీన నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్‌లో నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్యాంసన్






# నివాళి



మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి

మనసున్న మంచివాడు
నిష్కళంక ప్రజాసేవకుడు
విలువలున్న మంచి మిత్రుడు
నాకు ఆత్మీయ సన్నిహితుడు
మా "చంద్రయ్య"
ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...
నా నివాళి...

జె.కె.రెడ్డి
మాజీశాసనసభ్యుడు, నెల్లూరు.

Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.